

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 184 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 12 నవంబర్ 2025 | వెల : 4/-



## జడ్జీలపై ఆరోపణలు చేయడం ట్రెండ్‌గా మారింది

- ఇలాంటి పరిణామాలు న్యాయవ్యవస్థ సమగ్రతను తీవ్రంగా దెబ్బతీస్తాయి
- వీటిని అడ్డుకోవాలి.. సుప్రీంకోర్టు ఆందోళన
- ఈ పిటిషన్‌పై రెండు వారాల్లో వాదనలు వింటాం
- వివిధ అంశాలను ఏఐ వ్యవస్థలతో కావాల్సిన విధంగా మల్చుకునే ప్రమాదముంది

# అందెశ్రీ పాటలతో ప్రజల్లో స్ఫూర్తి

- అందెశ్రీని పద్మశ్రీతో గౌరవించడానికి కృషి చేద్దాం
- అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలని గత ఏడాది కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశా
- ఈ విషయంపై ఈ సంవత్సరం కూడా కేంద్రానికి లేఖ రాస్తా
- వారికి పద్మశ్రీ గౌరవం దక్కేలా కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ సహకరించాలి
- ఆయన రాసిన ప్రతీ పాట తెలంగాణలో స్ఫూర్తిని నింపింది
- ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన పాత్ర ఉండాలని తాను కోరా
- గద్దర్‌తో పాటు అందెశ్రీ కూడా ప్రజల్లో స్ఫూర్తి నింపారు
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్

పశువుల కాపరిగా, తాపీ మేస్త్రిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా రాష్ట్ర సాధనలో ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ గొప్ప పాత్ర పోషించారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. వారిని కోల్పోవడం తెలంగాణ సమాజంతో పాటు వ్యక్తిగతంగా తనకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. టీపీసీసీ అధ్యక్షుడిగా తాను పనిచేసిన సమయంలో.. అందెశ్రీని కలిసి తెలంగాణ ప్రజల సమస్యలపై చర్చించానని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన పాత్ర ఉండాలని తాను కోరానని గుర్తుచేశారు. గద్దర్‌తో పాటు అందెశ్రీ కూడా ప్రజల్లో స్ఫూర్తి నింపారని ఉద్ఘాటించారు. - మిగతా3లో



## తక్షణ సాయంగా రూ.12.99 కోట్లు

- మొంథా తుఫాను ప్రభావంతో ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాలో భారీ వర్షాలు కురిసిన విషయం తెలిసిందే
- రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలతో దెబ్బతిన్న ఇళ్ళకు రూ.15,000 చొప్పున సాయం అందిస్తూ ఉత్తర్వులు
- వరద బాధిత కుటుంబాలకు రూ.12.99 కోట్లు తక్షణ సాయం అందించాలని నిర్ణయం

హైదరాబాద్

మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన వరద బాధితుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వరద బాధిత కుటుంబాలకు రూ.12.99 కోట్లు తక్షణ సాయం అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. మొంథా తుఫాను ప్రభావంతో ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాలో భారీ వర్షాలు కురిసిన విషయం తెలిసిందే. - మిగతా3లో



## ఇస్లామాబాద్‌లో ఆత్మాహుతి దాడి

- ఇస్లామాబాద్ జ్యుడీషియల్ కాంప్లెక్స్ వద్ద భారీ పేలుడు
- ఈ ఘటనలో 12 మంది మృతి, 20 మందికి పైగా గాయాలు
- మృతుల్లో అత్యధికులు న్యాయవాదులేనని గుర్తింపు
- గ్యాస్ సిలిండర్ పేలుడా, ఆత్మాహుతి దాడా అనే కోణంలో దర్యాప్తు
- దక్షిణ వజీరిస్థాన్‌లో కేడెట్ కాలేజీపై టీటీపీ దాడి విఫలం
- ఈ దాడితో తమకు సంబంధం లేదని ప్రకటించిన టీటీపీ

## ప్రమాదంలో ఢిల్లీ.. కేంద్రం కీలక ఆదేశాలు


- పూర్తిగా క్షీణించిన గాలినాణ్యత
- ఢిల్లీ అంటేనే గాలి కాలుష్యానికి మారుపేరులా మారింది
- చలి కాలంలో ఆ తీవ్రత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు



- ఈ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలి
- తదితర కారణాలతో ఆ ప్రాంతంలో తరచుగా గాలి నాణ్యత క్షీణిస్తూ ఉంటుంది

## సహకార రుణ రంగాన్ని విస్తరించడమే లక్ష్యం

- కేంద్ర మంత్రి అమిత్ షా
- అర్బన్ కో-ఆపరేటివ్ సెక్టార్‌లో ఆర్థిక సంస్థల ద్వారా రుణాలు ఇవ్వడాన్ని పెంచేందుకు ప్రభుత్వం అనేక చర్యలు
- దేశంలోని 2,00,000 కంటే ఎక్కువ జనాభా ఉన్న ప్రతి పట్టణంలో వచ్చే ఐదేళ్లలో ఒక సహకార బ్యాంకు ఏర్పాటు
- గత రెండేళ్లలో ప్రభుత్వం ఎన్‌పీఏను 2.8 శాతం నుంచి 0.6 శాతానికి తగ్గించేందుకు ఎన్నో చర్యలు తీసుకుంది



## స్టేట్‌లో ఉన్న ఆకు రౌడీలంతా జూబ్లీహిల్స్‌లోనే తిరుగుతున్నారు



- మాట వినకపోతే బూతులు మాట్లాడుతున్నారని ఆవేదన
- కాంగ్రెస్ గూండాల బెదిరింపులకు ఓటర్ల భయపడవద్దు
- విజ్ఞతతో ఓటు హక్కు వినియోగించుకోవాలి
- జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు ఓటమి భయం పట్టుకుంది
- సురేశ్ యాదవ్ అనే వ్యక్తి అడ్డగోలుగా మాట్లాడుతున్నాడు

హైదరాబాద్

జూబ్లీహిల్స్‌లో ఓటర్లను కాంగ్రెస్ నేతలు బెదిరిస్తున్నారని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ తెలిపారు. కాంగ్రెస్‌కు ఓటేయాలని బెదిరింపులకు దిగుతూ.. మాట వినకపోతే బూతులు మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళ అభ్యర్థి అని చూడకుండా బూతులు మాట్లాడతారా అని మండిపడ్డారు. జూబ్లీహిల్స్‌లో జరుగుతున్న - మిగతా3లో




## బిహార్‌లో ఎన్‌డీఏ జయకేతనం

- ఎన్డీఏ కూటమినే అధికారం చేపట్టబోతున్నట్లు మెజార్టీ సర్వేలు వెల్లడి
- పీపుల్స్ సర్వే, టైమ్స్ నౌ, ఆపరేషన్ చాణక్యలు ఎన్డీఏకే పట్టం
- ఎన్డీయే కూటమికి 46.2 శాతం ఓట్లు
- మహాఘట్ బంధన్ కు 37.9 శాతం
- నూతనంగా స్థాపించిన జన్ సురాజ్ పార్టీకి 9.7 శాతం

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీదే గెలుపు

- ఎగ్జిట్ పోల్ సర్వేలు
- కాంగ్రెస్ పార్టీకి 46 శాతం నుంచి 48 శాతం ఓట్లు వస్తాయన్న ఎగ్జిట్ పోల్ సర్వేలు
- బీఆర్ఎస్ పార్టీకి 42 శాతం వరకు ఓట్లు వస్తాయన్న ఎగ్జిట్ పోల్ సర్వేలు
- బీజేపీకి 6 నుంచి 8 శాతం ఓట్లు వస్తాయన్న సర్వేలు



హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఎగ్జిట్ పోల్ సర్వే ఫలితాలు సూచిస్తున్నాయి. దాదాపు అన్ని సర్వేలు కాంగ్రెస్ పార్టీ వైపే మొగ్గు చూపుతున్నాయి. మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈరోజు పోలింగ్ ముగియగా, 14వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనుంది. సాయంత్రం 6 గంటలలోపు క్యూలైన్‌లో - మిగతా3లో



## బీజాపూర్‌లో ఎన్‌కౌంటర్

- ఆరుగురు మావోయిస్టుల మృతి
- ఈ సమయంలో అక్కడ దాక్కున్న మావోయిస్టులు కాల్పులు జరిపారు
- భద్రతా దళాలు దీటుగా బదులిచ్చాయి
- సెర్చ్ ఆపరేషన్ సమయంలో సంఘటనా స్థలంలో ఆరుగురు మావోయిస్టుల మృతదేహాలను గుర్తింపు

# జన్నారం మండలంలో అక్రమంగా ప్రైవేట్ హాస్టల్ నిర్వాహణ








**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,నవంబర్ 11 (సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో చెరువులో కట్టిన ఇంటిలో శివాలయం కాలనీలో అక్రమ హాస్టల్ నిర్వాహకుడు సృజన్ అందరికీ ఎకనామం పెట్టి పరారయ్యాడు.పిల్లల తల్లిదండ్రులను నమ్మబలికి ఇక్కడ కొత్త ఇన్స్టిట్యూట్ ఏర్పాటు చేస్తాను కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ పెడతాను గర్ల్స్,బాయ్స్ సపరేట్ హాస్టల్ నిర్వహిస్తున్నానని చెప్పి డబ్బులు వసూలు చేసుకుని అడ్రస్ లేకుండా పారిపోయినట్లు తెలుస్తుంది.హాస్టల్ బోర్డు ఒకచోట మరియు హాస్టల్ నిర్వహణ ఒకచోట నిర్వహిస్తూ గర్ల్స్,బాయ్స్ అందరినీ ఒకే హాస్టల్లో ఒకే చోట పడుకోబెడుతూ పిల్లల తల్లిదండ్రులను బురిడీ కొట్టించి అక్రమంగా సంపాదిస్తున్నట్లు తెలుస్తుంది.ఈ విషయమై సంబంధిత అధికారులను తమ ప్రతినిధి సంప్రదించగా ఆ హాస్టల్ నిర్వహణకు దగ్గర నుండి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని,ఆ హాస్టల్ ఉన్న విషయం మా దృష్టికి రాలేదని తెలిపారు.ఇదే విషయం స్థానిక పోలీస్ అధికారి ఎస్సై గొల్లపల్లి అనూషను సంప్రదించగా అక్కడ హాస్టల్ నిర్వహిస్తున్న విషయం ఇప్పటివరకు తమ దృష్టికి రాలేదు కానీ ఆ హాస్టల్ నిర్వాహకుడు సృజన్ కొంతమంది దగ్గర లక్షల రూపాయల డబ్బులు తీసుకుని పారిపోయి ఫోన్ రిసీవ్ చేయడం లేదని విషయం ఆమె తమ ప్రతినిధితో తెలిపారు. హాస్టల్ నిర్వహించిన హాస్టల్ నిర్వాహకుడు అడ్రస్ లేకుండా పారిపోయి వారి భార్య హాస్టల్ నిర్వహిస్తూ స్థానికంగా వారికి ఎవరు చుట్టాలు లేకపోయినా కొంతమందికి నెల నెల మామూలు ఇస్తూ మా చుట్టాలు అని చెప్పుకునేటట్టు చేస్తున్నట్టు తెలుస్తుంది.జన్నారంలో ఓ వ్యక్తి అక్రమ ఫైనాన్స్ నడిపిస్తూ వారు తమ చుట్టాలు అని చెబుతూ సృజన్ అక్రమాలకు పాల్పడడానికి కారకుడు అవుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.వారికి స్థానికంగా ఎలాంటి చుట్టరికం లేకపోయినా ఇంతకముందు స్లేట్ హాస్టల్లో పనిచేసిన సృజన్ కొన్ని అవకతవకలకు పాల్పడడంతో స్లేట్ స్కూల్ యజమాని అతనిని అక్కడి నుండి తీసివేయగా ఎవరికి తెలియకుండా ఫుడ్ సేఫ్టీ సర్టిఫికెట్ ఆన్లైన్లో అప్లై చేసి ఒక సర్టిఫికెట్ను పేరెంట్స్ కు చూస్తూ అన్ని అనుమతులు ఉన్నాయని ఆ హాస్టల్లో విద్యార్థులను చేర్పించుకుంటూ సరైన తిండి వసతులు లేకుండానే ఆ చెరువులో హాస్టల్ నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులకు వివరణ కోరగా ఆ హాస్టల్ నిర్వహణపై ఎలాంటి అనుమతులు తాము ఇవ్వలేదని,అక్కడ అనుకోని సంఘటనలు ఏమి జరిగినా తమ బాధ్యత ఉండదని తేల్చి చెప్పేస్తున్నారు.తల్లిదండ్రులు ఇప్పటికైనా అర్థం చేసుకొని గుర్తు తెలియని వ్యక్తుల చేతుల్లో తమ పిల్లలను అప్పజెప్పకుండా హాస్టల్ నుండి తమ పిల్లలను తీసుకువెళ్లాలని చాలామంది కోరుతున్నారు.ఈ హాస్టల్కు ఎలాంటి




అనుమతులు లేకుండానే అక్రమంగా నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది.అక్కడ ఎలాంటి వసతులు కూడా లేవని,ఓ రోజు తమ ప్రతినిధి వెళ్లి ప్రతి రోజు పిల్లలకు అన్నం పెట్టేటటువంటి బోర్డు ఫోటో తీయగా రెండో రోజు ఆ బోర్డు కనబడకుండా ఆ హాస్టల్ యజమాని భార్యతీసి వేసినట్లు తెలుస్తుంది.అక్కడ బాయ్స్ హాస్టల్ కానీ గర్ల్స్ హాస్టల్ కు కానీ వార్డెన్సి లేకుండానే హాస్టల్ నిర్వహిస్తూ అక్రమంగా సంపాదిస్తున్న ఈ హాస్టల్ పై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులతో పరువు కోరుతున్నారు.

# జడ్జీలపై ఆరోపణలు చేయడం ట్రెండ్‌గా మారింది

**న్యూఢిల్లీ:** తమకు అనుకూలంగా తీర్పులు రాని పక్షంలో లాయర్లు, కక్షిదారులు న్యాయమూర్తులపై అవమానకరమైన, అశ్లీలతతో కూడిన ఆరోపణలు చేయడం నేడు ట్రెండ్‌గా మారిపోయిందని సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఇలాంటి పరిణామాలు న్యాయవ్యవస్థ సమగ్రతను తీవ్రంగా దెబ్బతీస్తాయని, వీటిని అడ్డుకోవాలనిప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌ల ధర్మాసనం వ్యాఖ్యానించింది. తెలంగాణకు చెందిన కక్షిదారు పెద్ది రాజు, అతడి తరఫున వాదించిన ఇద్దరు లాయర్లపై ధిక్కార చర్యలను నిలిపివేస్తూ ఈ మేరకు పేర్కొంది. ఈ ముగ్గురూ తెలంగాణ హైకోర్టుకు క్షమాపణలు చెప్పడం, న్యాయస్థానం అంగీకరించడం జరిగినందున మళ్లీ విచారణ అవసరం లేదని తెలిపింది. అదేవిధంగా, న్యాయస్థానపు అధికారులుగా ఉన్న లాయర్లు ఈ కోర్టు లేదా ఏ హైకోర్టు న్యాయమూర్తులపై అయినా ఆరోపణలు చేసే పిటిషన్‌దారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. తెలంగాణ హైకోర్టుకు చెందిన జస్టిస్ మౌసుమి భట్టాచార్యపై పెద్ద రాజు, అతడి ఇద్దరు లాయర్లు అనుచిత వ్యాఖ్యలు చేయడం వివాదం రేపింది.

**న్యాయవ్యవస్థలో ఏఐపై మార్గదర్శకాలు: సుప్రీం**

కృత్రిమ మేధ(ఏఐ) సాంకేతికత దుర్వినియోగం అవుతుండటంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయ్ ఆందోళన వ్యక్తం చేశారు. కోర్టు గదిలో విచారణ జరుగుతున్న సమయంలో తనపై ఓ లాయర్ షూ విసిరేసిన ఘటనను తప్పుగా చూపిస్తున్న ఒక మార్ఫింగ్



వీడియో సోషల్ మీడియాలో ప్రచారమవుతున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. న్యాయవ్యవస్థలో ఏఐ వినియోగంపై మార్గదర్శకాలు జారీ చేయాలంటూ అభినవ్ శ్రీవాస్తవ అనే లాయర్ వేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఆయనీ వ్యాఖ్యలు చేశారు. ఈ పిటిషన్‌పై రెండు వారాల్లో వాదనలు వింటామన్నారు. వివిధ అంశాలను ఏఐ వ్యవస్థలతో కావాల్సిన విధంగా మల్చుకునే ప్రమాదముందని పిటిషనర్ హెచ్చరించారు. ఏఐ వినియోగంతో అనేక అనూహ్య సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. న్యాయవ్యవస్థ, న్యాయ విధులకు సంబంధించినంత వరకు ఏఐ నిష్పాక్షిక డేటాను కలిగి ఉండాలని, జవాబుదారీతనంతో కూడిన డేటా యాజమాన్యం పారదర్శకంగా ఉండాలని పిటిషన్ పేర్కొంది. లేకుంటే సైబర్ దాడుల ప్రమాదం పెరుగుతుందని హెచ్చరించింది. అక్టోబర్ 6వ తేదీన రాకేశ్ కిశోర్ అనే లాయర్ విచారణ జరుగుతున్న సమయంలో సీజేఐ వైపు షూ విసరడం తీవ్ర కలకలం రేపింది.

# ఇస్లామాబాద్‌లో ఆత్మాహుతి దాడి

పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ భారీ పేలుడుతో దద్దరిల్లింది. మంగళవారం నాడు నగరంలోని జ్యుడీషియల్ కాంప్లెక్స్ సమీపంలో జరిగిన శక్తిమంతమైన పేలుడులో కనీసం 12 మంది ప్రాణాలు కోల్పోగా, 20 మందికి పైగా గాయపడ్డారు. మృతుల్లో అత్యధికులు న్యాయవాదులేనని పాక్ మీడియా వర్గాలు వెల్లడించాయి. ఇది ఆత్మాహుతి దాడి అని భావిస్తున్నారు. స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో కోర్టు గేటు వద్ద పార్క్ చేసి ఉన్న ఓ కారులో ఈ పేలుడు సంభవించింది. ఇది అత్యంత రద్దీగా ఉండే సమయం కావడంతో ప్రాణనష్టం ఎక్కువగా జరిగింది. ప్రాథమిక దర్యాప్తు ప్రకారం, కారులోని గ్యాస్ సిలిండర్ పేలడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని భావిస్తున్నా, ఇది ఆత్మాహుతి దాడి అయి ఉండొచ్చని కూడా పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ పేలుడు తీవ్రతకు చుట్టుపక్కల పార్క్ చేసిన అనేక వాహనాలు ధ్వంసమయ్యాయి. సుమారు 6 కిలోమీటర్ల దూరం వరకు పేలుడు శబ్దం వినిపించినట్లు స్థానికులు తెలిపారు. "నేను నా కారు పార్క్ చేసి కాంప్లెక్స్‌లోకి వెళుతుండగా, గేటు దగ్గర పెద్ద శబ్దం



వినిపించింది. అక్కడ రెండు మృతదేహాలు పడి ఉన్నాయి. అనేక కార్లు మంటల్లో కాలిపోతున్నాయి" అని రుస్తుమ్ మాలిక్ అనే న్యాయవాది ఏఎఫ్‌పీ వార్తా సంస్థకు వివరించారు. ఈ ఆత్మాహుతి దాడిని పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**పెషావర్ తరహా దాడికి కుట్ర భగ్నం**

ఈ పేలుడుకు కొన్ని గంటల ముందే దక్షిణ వజీరిస్థాన్‌లో పాక్ భద్రతా దళాలు ఓ ఉగ్రకుట్రను భగ్నం చేశాయి. వానాలోని కేడెట్ కాలేజీపై తెహ్రీక్-ఏ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులు చేయబోయిన దాడిని భద్రతా దళాలు అడ్డుకుని, ఇద్దరు ఉగ్రవాదులను హతమార్చాయి. 2014లో పెషావర్‌లోని ఆర్మీ స్కూల్‌పై జరిగిన తరహా దాడినే పునరావృతం చేయాలని ఉగ్రవాదులు ప్రయత్నించారని పాక్ సైన్యం వెల్లడించింది. ఆనాటి దాడిలో 154 మంది ప్రాణాలు కోల్పోయారు. గత కొంతకాలంగా పాకిస్థాన్ టీటీపీ ఉగ్రవాదుల నుంచి తీవ్ర ముప్పును ఎదుర్కొంటోంది. ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్లు అధికారంలోకి వచ్చిన తర్వాత పాక్‌లో టీటీపీ కార్యకలాపాలు పెరిగాయి. టీటీపీ నాయకులకు ఆఫ్ఘనిస్థాన్ ఆశ్రయం కల్పిస్తోందని ఇస్లామాబాద్ ఆరోపిస్తుండటంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి.

## బీజాపూర్‌లో ఎన్‌కౌంటర్



ఛత్తీస్‌గఢ్ బీజాపూర్‌లో మంగళవారం మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య భీకర ఎదురుకాల్పులు జరిగాయి. ఇంద్రావతి నేషనల్ పార్క్ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరిగిందని పోలీసులు ధ్రువీకరించారు. ఇప్పటి వరకు ఆరుగురు మావోలు మృతి చెందినట్లుగా పోలీసులు తెలిపారు. ఎన్‌కౌంటర్‌ను బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ ధ్రువీకరించారు. ఇంద్రావతి నేషనల్ పార్క్ ప్రాంతంలో భద్రతా దళాల బృందం నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో పాల్గొందని.. ఈ సమయంలో అక్కడ దాక్కున్న మావోయిస్టులు కాల్పులు జరిపారని.. భద్రతా దళాలు దీటుగా బదులిచ్చాయని ఎస్పీ పేర్కొన్నారు. ఉదయం పది గంటల నుంచి కాల్పులు జరుగుతున్నట్లుగా ఆయన వివరించారు. డీఆర్‌జీ బీజాపూర్, దంతేవాడ, ఎస్‌టీఎఫ్ సంయుక్త బృందాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారన్నారు. సెర్చ్ ఆపరేషన్ సమయంలో సంఘటనా స్థలంలో ఆరుగురు మావోయిస్టుల మృతదేహాలను గుర్తించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఇన్సాస్, స్టెన్‌గన్, 303 రైఫిల్స్‌తో పాటు ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలను, ఇతర సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ పీ మాట్లాడుతూ డీఆర్‌జీ, ఎస్టీఎఫ్, బస్తర్ ఫైటర్స్, సీఆర్పీఎఫ్, సీఏఎఫ్ దళాలను చుట్టుపక్కల ప్రాంతాలకు పంపినట్లు ఐజీ పేర్కొన్నారు. ఎన్‌కౌంటర్‌లో గాయపడ్డ నలుగురు నక్సల్స్‌ను సంఘటనా స్థలంలోనే అరెస్టు చేసినట్లు బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ పేర్కొన్నారు. సంఘటనా స్థలంలోనే వారికి చికిత్స అందించి.. అంబులెన్స్ ద్వారా బీజాపూర్ జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు.

## ప్రమాదంలో ఢిల్లీ.. కేంద్రం కీలక ఆదేశాలు



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో వాతావరణ పరిస్థితులు తీవ్ర ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయి. ఈ రోజు ఉదయం గాలి నాణ్యత పూర్తిగా క్షీణించి (ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్)లో 425కి చూపించడంతో కేంద్రం తక్షణ చర్యలకు ఉపక్రమించి నిషేదాజ్ఞాలు విధించింది. ఈ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపింది.

**పూర్తిగా క్షీణించిన గాలినాణ్యత**

ఢిల్లీ అంటేనే గాలి కాలుష్యానికి మారుపేరులా మారింది. చలి కాలంలో ఆ తీవ్రత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఢిల్లీలో ఉన్న ప్రత్యేక వాతావరణ పరిస్థితులతో పాటు అధిక స్థాయిలో వాహనాలు వాడడం, పంట వ్యర్థాలను కాల్చివేయడం, తదితర కారణాలతో ఆ ప్రాంతంలో తరచుగా గాలి నాణ్యత క్షీణిస్తూ ఉంటుంది. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం 362 గా ఉన్న గాలి నాణ్యత మంగళవారం ఉదయం మరింతగా క్షీణించి 425కు చేరి తీవ్ర ప్రమాదకర స్థాయికి చేరింది. దీంతో వెంటనే స్పందించిన కేంద్రం పలు నిషేదాజ్ఞాలు జారీ చేసింది.

అత్యవసరమయితే తప్ప నిర్మాణాలు చేపట్టడం లేదా కూల్చివేయడం నిషేదమని తెలిపింది.

రాజధాని పరిసర ప్రాంతాలలోని అన్ని మైనింగ్ కార్యక్రమాలను తక్షణమే నిలిపివేయాలని ఆదేశించింది.

బీఎస్-3 పెట్రోల్, బీఎస్-4 డిజీల్ వాహనాలు రోడ్లపై తిరగడం నిషేదం.( దివ్యాంగులకు మినహాయింపు)

5వ తరగతి వరకూ పాఠశాలలు హైబ్రీడ్ మోడల్ లో క్లాసులు నిర్వహించాలని తెలిపింది. వీలైతే విద్యార్థులు క్లాసులు ఆన్?లైన్ మోడల్?లో వినాలని సూచించింది.

ఎయిర్ క్యాలిటీ ఇండెక్స్ కొలతలు

స్టేజ్-1 తక్కువ (200-300)

స్టేజ్-2 మరింత తక్కువ (301-400)

స్టేజ్-3 ప్రమాదకరస్థాయి (401-450)

స్టేజ్-4 తీవ్రప్రమాదకరం( 450 ప్లస్)

## ఢిల్లీ పేలుడు కేసు ఎన్‌ఐఏకి అప్పగింత



రాజధాని ఢిల్లీలో పేలుడుతో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. నిత్యం రద్దీగా ఉండే చారిత్రాత్మక ఎర్రకోట సమీపంలోని మెట్రో స్టేషన్ దగ్గర ఉన్న సుభాష్ మార్గ్ ట్రాఫిక్ సిగ్నల్ వద్ద సోమవారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో భారీ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ఇప్పటి వరకూ 12 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 17 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇక ఈ పేలుడు కేసు దర్యాప్తును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఏ)కు అప్పగించారు. పేలుడు ఘటనపై ఎన్‌ఐఏ త్వరలో నివేదిక ఇవ్వనుంది. మరోవైపు పేలుడు ఘటనలో మృతుల సంఖ్య పెరిగింది. నిన్న తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఇవాళ మరో ముగ్గురు మరణించినట్లు ఢిల్లీ పోలీసులు మంగళవారం ప్రకటించారు. దీంతో పేలుడు ఘటనలో మరణించిన వారి సంఖ్య 12కి పెరిగింది. ఇదిలా ఉండగా.. పేలుడు ఘటనపై యూఏపీఏ చట్టం కింద ఢిల్లీ పోలీసులు కేసు బుక్ చేశారు. కోత్వాలి పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. యూఏపీఏలోని సెక్షన్ 16, 18 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. భారతీయ న్యాయ సంహిత చట్టం కింద కూడా కేసులు బుక్ చేశారు. ప్రస్తుతం పలు ప్రదేశాల్లో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. దేశ రాజధాని హై అలర్ట్‌లో ఉన్నది. ఎయిర్‌పోర్టు, రైల్వే స్టేషన్, బస్ టర్మినళ్ల వద్ద బందోబస్తు పెంచారు.

# రాష్ట్రంలో కుమ్మర సోదరుల బలోపేతానికి సంఘం ఆధ్వర్యంలో చొరవ





**తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుమ్మరి లక్ష్మీనారాయణ**

**రాజేంద్రనగర్,నవంబర్11(సూర్యరేఖ)** రాష్ట్రంలో కుమ్మర సోదరుల బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుమ్మరి లక్ష్మీనారాయణ అన్నారు.తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం అధ్యక్షులు నడికుడ జయంత్ రావు ఆధ్వర్యంలో త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కుమ్మరులకు సారె చక్రాలని పంపిణీ చేయాలన్న సంకల్పంతో,కార్యచరణను రూపొందిస్తున్న హైదరాబాద్ జిల్లా యువత విభాగం అధ్యక్షులు కొల్లూరి అర్జున్ తాత,నానమ్మల జ్ఞాపకార్థంగా సోషల్ మీడియాలో తన ఇన్ స్టాగ్రాం ద్వారా అత్యంత ప్రజాదరణ పొందిన కుమ్మర కొడంగల్ కుమ్మర రమేష్ ను మరింత ప్రోత్సాహించాలన్న సంకల్పంతో వారికి సారె చక్రం బహూకరించారు. ఈ మధ్య సోషల్ మీడియాలో తాము కుమ్మరోల్లం అంటూ తన ఇన్ స్టా ద్వారా అత్యంత ప్రాచుర్యం పొందారని వివరించారు.ఈ మేరకు రమేశ్ ను అందరూ అభినందించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుమ్మరి లక్ష్మీనారాయణ రాష్ట్ర ఉద్యోగ విభాగం అధ్యక్షులు శ్యామ్ కుమార్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి నిమ్మలూరి శ్రీనివాస్ అధ్యక్షులు చేవెళ్ళ నియోజకవర్గం కన్వీనర్ ఎర్నెల్లి శంకర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు సందుగారి శ్రీనివాస్ హైదరాబాద్ జిల్లా యువత విభాగం అధ్యక్షులు కొల్లూరి అర్జున్,యువనాయకుడు ప్రమోద్ రూపేషలు తదితరులు పాల్గొన్నారు.

# మీరాలం ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి రంగం సిద్ధం..రూ.319.24 కోట్లతో నిర్మాణం


**హైదరాబాద్ అందాల సిగలో మరో మణిహార..**
**పనులు దక్కించుకున్న కేఎన్ఆర్ సంస్థ..**

**రాజేంద్రనగర్,నవంబర్11(సూర్యరేఖ)** భాగ్యనగర సిగలో మరో మణిహారం చేరనుంది. నగరవాసులు ఎంతోకాలంగా ఎదురు చూస్తోన్న 'మీరాలం ఐకానిక్ బ్రిడ్జి'నిర్మాణానికి రంగం సిద్ధమైంది.ప్రముఖ నిర్మాణ సంస్థ కేఎన్ఆర్ రూ.319.24 కోట్లకు ఈ టెండరు దక్కించు కుంది. మూసీ నది పరీవాహక ప్రాంత అభివృద్ధి సంస్థ (ఎంఆర్డీసీఎల్)ఆధ్వర్యంలో ఈ వంతెన నిర్మాణం జరగనుంది.ఇప్పటికే క్షేత్రస్థాయిలో ఎంఆర్డీసీఎల్ ఇంజినీర్లు మట్టి పనులు చేపట్టారు. ఇక గుత్తేదారు సంస్థ రంగం దిగనుందని రెండేళ్లలో ప్రాజెక్టు పూర్తవుతుందని ఉన్నతాధి కారులు వెల్లడించారు.

**-జాతీయ రహదారి నుంచి..**

**నిజాం సంస్థానంలో**

దివాన్ గా పనిచేసిన మీర్ ఆలం బహదూర్ పేరుతో నిర్మాణమైన ఈ చెరువును1806లో నిర్మించారు. ప్రస్తుతం 450 ఎకరాల్లో తటాకం విస్తరించి ఉంది. ఓవైపు జూపార్కు, మరోవైపు బెంగళూరు జాతీయ రహదారి ఉండటంతో.



చెరువుపై ఆకట్టుకునే ఆకృతిలో నాలుగు వరుసల రోడ్లతో వంతెన నిర్మించి పర్యాటకాన్ని అభివృద్ధి చేయాలని రాష్ట్రప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.బెంగళూరు జాతీయ రహదారిని చింతల్మెంట్ ప్రాంతంతో అనుసంధాన చేయడం ద్వారా.. ట్రాఫిక్ సమస్య కూడా తగ్గనుంది.

**-ఇలా ఉంటుంది..**

పొడవు 2.5 కి.మీ,వెడల్పు16.5 మీటర్లు (నాలుగు వరుసల రోడ్డు,చివరన విశాలమైన కాలిబాట)

**-ఎక్కడి నుంచి ఎక్కడికి..**

చెరువుకు పశ్చిమాన ఉన్న చింతల్మెట్,తూర్పున శాస్త్రిపురం నుంచి సాగిపోయే బెంగళూరు జాతీయ రహదారిని కలుపుతూ ఐకానిక్ వంతెన నిర్మిస్తారు.

# ఇళ్లుదగ్ధమై రోడ్డున పడిన కుటుంబానికి అండగా ఉంటాం





**మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్**

**రాజేంద్రనగర్,నవంబర్11(సూర్యరేఖ)** మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని శ్రీరామ్ నగర్ లో ఇటీవల మంటలు అంటుకొని ఇళ్లు దగ్ధమైన ఘటనలో ఓ దళిత కుటుంబం రోడ్డున పడిందని,వారికి తమ వంతుగా అండగా ఉంటామని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు.ఈ మేరకు ఆయన బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దళిత కుటుంబానికి తాము అండగా ఉంటామన్నారు.బాధిత మహిళకు తన సహాయంగా రూ.11వేలను,కొంపల్లి జగదీష్ రూ.3 వేలను అందించారు. అంతేకాకుండా రాజేంద్రనగర్ మండల తహశీల్దార్ తో మాట్లాడి వారికి జరిగిన నష్టానికి ప్రభుత్వం తరపున ఆదుకోవాలని కోరారు.ఈ తహశీల్దార్ సైతం సానుకూలంగా స్పందించారన్నారు. బాధిత కుటుంబానికి చేయూతనందించేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రాజేష్ యాదవ్ ఎడ్లకాడి సూర్యం,ఈర్లపల్లి ప్రవీణ్, జి.రాజు,ఉప్పల్ శ్రీను,రాజ్ కుమార్,జే సునీల్ వెంకటరమణ రిషి,తదితరులు పాల్గొన్నారు.



## అందెశ్రీ పాటలతో ప్రజల్లో స్ఫూర్తి

-మొదటిపేజీ తరువాయి

ఆయన రాసిన ప్రతీ పాట తెలంగాణలో స్ఫూర్తిని నింపిందని కీర్తించారు. అందుకే ఆయన రాసిన 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని పాఠ్యాంశంగా చేర్చేందుకు మంత్రివర్గంలో నిర్ణయం తీసుకుంటామని మాటిచ్చారు. ఆయన పేరుతో ఒక స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించేందుకు తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఆయన పాటల సంకలనం 'నిప్పుల వాగు' తెలంగాణ సమస్యలపై పోరాడేవారికి గైడ్‌గా ఉపయోగపడుతుందని వివరించారు సీఎం రేవంత్‌రెడ్డి.

అందుకే 20 వేల పుస్తకాలను ముద్రించి తెలంగాణలోని ప్రతీ లైబ్రరీలో 'నిప్పుల వాగు' ను అందుబాటులో ఉంచుతామని స్పష్టం చేశారు. అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలని గత ఏడాది కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశామని గుర్తుచేశారు. ఈ విషయంపై ఈ సంవత్సరం కూడా కేంద్రానికి లేఖ రాస్తామని పేర్కొన్నారు. వారికి పద్మశ్రీ గౌరవం దక్కేలా కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్ సహకరించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరపున అందెశ్రీని పద్మశ్రీతో గౌరవించడానికి కేంద్రమంత్రులు కృషి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

కాగా, ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ పార్థీవ దేహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. ఈరోజు (మంగళవారం) ఘట్‌కేసర్ చేరుకున్న సీఎం.. అందెశ్రీ అంత్యక్రియలకు హాజరయ్యారు. కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న ఆయన సతీమణిని ఓదార్చారు. అందెశ్రీ పాడెను సీఎం రేవంత్ మోశారు. లాలాపేట్ జయశంకర్ స్టేడియం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్‌కేసర్ వరకు అంతిమయాత్ర సాగింది.

అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం: సీఎం రేవంత్

"తెలంగాణ ఉద్యమకారుడిగా రాష్ట్ర సాధనలో గొప్ప పాత్ర పోషించిన వ్యక్తి అందెశ్రీ. వారిని కోల్పోవడం తెలంగాణ సమాజంతో పాటు వ్యక్తిగతంగా నాకు తీరని లోటు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఆయనను కలిసి తెలంగాణ ప్రజల సమస్యల పరిష్కారానికి మీ పాత్ర ఉండాలని కోరా. గద్దర్ అన్నతో పాటు అందెశ్రీ కూడా ప్రజల్లో స్ఫూర్తి నింపారు. ఆయన రాసిన ప్రతీ పాట తెలంగాణలో స్ఫూర్తిని నింపింది .అందుకే ఆయన రాసిన "జయ జయహే తెలంగాణ" గీతాన్ని పాఠ్యాంశంగా చేర్చేందుకు మంత్రివర్గంలో నిర్ణయం తీసుకుంటాం. ఆయన పేరుతో ఒక స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తాం. వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. ఆయన పాటల సంకలనం "నిప్పుల వాగు" ఒక భగవద్గీతగా, బైబిల్‌గా, ఖురాన్‌గా తెలంగాణ సమస్యలపై పోరాడేవారికి గైడ్‌గా ఉపయోగపడుతుంది. అందుకే 20 వేల పుస్తకాలను ముద్రించి తెలంగాణలోని ప్రతీ లైబ్రరీ లో ఆ పుస్తకాన్ని అందుబాటులో ఉంచుతాం" అని సీఎం రేవంత్ తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీదే గెలుపు

-మొదటిపేజీ తరువాయి

నిలబడిన వారికి ఓటు వేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు. వివిధ ఎగ్జిట్ పోల్ సర్వేల ప్రకారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు 46 శాతానికి పైగా ఓట్లు వచ్చే అవకాశం ఉంది. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు 41 శాతం నుంచి 42 శాతం ఓట్లు, బీజేపీకి 6 నుంచి 8 శాతం ఓట్లు వచ్చే అవకాశం ఉందని ఎగ్జిట్ పోల్ సర్వే ఫలితాలు వెల్లడిస్తున్నాయి.

**వివిధ ఎగ్జిట్ పోల్ సర్వే ఫలితాలు ఈ విధంగా ఇలా ఉన్నాయి**

చాణక్య స్ట్రాటజీస్ - కాంగ్రెస్ 46 శాతం, బీఆర్ఎస్ 41 శాతం, బీజేపీ 6 శాతం.
పీపుల్స్ పల్స్ - కాంగ్రెస్ 48 శాతం, బీఆర్ఎస్ 41 శాతం, బీజేపీ 6 శాతం.
స్మార్ట్ పోల్ - కాంగ్రెస్ 48.2 శాతం, బీఆర్ఎస్ 42.1 శాతం, బీజేపీ 8 శాతం.

## స్టేట్‌లో ఉన్న ఆకు రౌడీలంతా జూబ్లీహిల్స్‌లోనే తిరుగుతున్నారు



-మొదటిపేజీ తరువాయి

రౌడీయిజం భరించలేక మాగంటి సునీత ఉద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ గూండాల బెదిరింపులకు ఓటర్ల భయపడవద్దని సూచించారు. విజ్ఞతతో ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు ఓటమి భయం పట్టుకుందని మాగంటి సునీత అన్నారు. స్టేట్‌లో ఉన్న ఆకు రౌడీలంతా జూబ్లీహిల్స్‌లో తిరుగుతున్నారని తెలిపారు. సురేశ్ యాదవ్ అనే వ్యక్తి అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులకు జూబ్లీహిల్స్‌లో ఏం పని అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో తిరగాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. పోలింగ్ కేంద్రాల వద్ద బీఆర్ఎస్ ఏజెంట్లు కూర్చుంటే వాళ్లను కూర్చోనివ్వడం లేదని తెలిపారు. పోలింగ్ బూతుల్లోని టేబుళ్లను బయట పడేస్తున్నారని తెలిపారు. పోలీసులు వారి దగ్గరి టేబుల్స్, చైర్లు లాక్కొని దౌర్జన్యం చేస్తున్నారని మండిపడ్డారు. బిర్యానీల్లో డబ్బులు పెట్టి ఓటర్లకు ఇస్తున్నారని చెప్పారు. బిర్యానీ ప్యాకెట్లను చూసి కూడా పోలీసులు వదిలేస్తున్నారని తెలిపారు. కొన్ని బూత్‌ల్లో రిగ్గింగ్ చేస్తున్నారని ఆరోపించారు. వికలాంగులకు వీల్‌చైర్స్ కూడా సరిపడేంతగా పెట్టలేదని తెలిపారు. రజియా అనే అమ్మాయి ఇంటికి వెళ్లి దాడులకు దిగుతున్నారని అన్నారు. ఓటింగ్‌కు ఇంకా నాలుగు గంటల సమయం ఉంది.. దయచేసి ప్రజలంతా బయటకొచ్చి ఓట్లు వేయాలని మాగంటి సునీత కోరారు. జూబ్లీహిల్స్ ఓటర్లు చైతన్యం ప్రదర్శించి ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని రౌడీరాజ్యంగా మార్చేశారని తెలిపారు. నవీన్ యాదవ్ మనుషులు వచ్చి రేపు నీ సంగతి చెప్తానని నన్నే బెదిరించారని పేర్కొన్నారు. ఇలాంటి రౌడీ రాజ్యాన్ని అడ్డుకోవాలంటే కేసీఆర్ పార్టీని గెలిపించాలని కోరారు. నా భర్త మాగంటి గోపీనాథ్ ఎన్నో ఎన్నికల్లో పోటీ చేశాడు.. కానీ ఇంత దౌర్జన్యం ఎప్పుడూ చూడలేదని సునీత అన్నారు. 13వ తేదీవరకు ఎన్ని కుట్రలు చేస్తారో చేయండి.. 14వ తేదీ తర్వాత నేను గెలిచాక అందరి సంగతి చెబుతానని హెచ్చరించారు. జూబ్లీహిల్స్ ప్రజలందరికీ బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు.

## తక్షణ సాయంగా రూ.12.99 కోట్లు

-మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలో వరదల్లో నష్టపోయిన కుటుంబాలకు తక్షణ సాయం అందిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలతో దెబ్బతిన్న ఇళ్ళకు రూ.15,000 చొప్పున సాయం అందిస్తూ రెవిన్యూ విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ ఉత్తర్వులు విడుదల చేశారు. జిల్లా కలెక్టర్లు పంపించిన నివేదికల ప్రకారం 15 జిల్లాల్లో 8662 ఇండ్లు దెబ్బతినగా.. వీరికి తక్షణ సాయంగా రూ.12.99 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నిధులను నేరుగా బాధిత కుటుంబాల బ్యాంక్ ఖాతాలో జమ చేయనున్నారు. కాగా.. అక్టోబర్ 27 నుంచి 30 వరకు వరుసగా నాలుగు రోజులు రాష్ట్రంలోని 16 జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. వరంగల్, హన్మకొండ, వికారాబాద్, వనపర్తి, రంగారెడ్డి, కరీంనగర్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, యాదాద్రి భువనగిరి, సిద్ధిపేట, రాజన్న సిరిసిల్ల, ములుగు, మహబూబాబాద్, సూర్యాపేట, భద్రాద్రి కోతగూడెం, నల్గొండ జిల్లాలు భారీ వర్షాలకు తీవ్రంగా ప్రభావితమైన విషయం తెలిసిందే.

# అధికారైన,కార్మికుడైన 8గంటలు కచ్చితంగా పనిచేయాలి

**సింగరేణిని 100మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి స్థాయికి పెంచుదాం..**
**త్వరలో గనుల వేలంలో 10 బొగ్గు బ్లాక్ ల సాధనకు ప్రయత్నాలు..**
**కార్మికుల సమస్యల పరిష్కారానికి అన్నివేళలా సంసిద్ధం..**
**మెడికల్ అటెండెన్స్ నిబంధనలు సరళతరం చేస్తాం..**
**సకాలంలో పదోన్నతులకు చర్యలు తీసుకుంటాం..**
**ఉద్యోగులు,అధికారులపై విచారణలు కాలపరిమితిలో పూర్తి..**
**ప్రమాద రహిత సింగరేణి ధ్యేయంగా పనిచేయాలి..**
**కార్మిక సంఘాల సహకారం ఎంతో అవసరం..**
**38వ సంయుక్త సంప్రదింపుల కమిటీ సమావేశంలో సీఎండీ ఎన్.బలరామ్**





**మందమర్రి,నవంబరు11(సూర్యరేఖ)** గతానికి భిన్నంగా ఈసారి గుర్తింపు,ప్రాతినిధ్య కార్మిక, అధికార సంఘాలతో జరిగిన నిర్మాణాత్మక సమావేశాలు ప్రశాంతంగా,నిర్మాణాత్మక సూచనలతో సలహాలతో హుందాగా జరిగాయని, కార్మిక సంఘాలు సూచించిన అన్ని సమస్యలపైన కూలంకషంగా చర్చించి సానుకూలంగా నిర్ణయాలు తీసుకుంటామని సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో మంగళవారం గుర్తింపు ప్రాతినిధ్య కార్మిక సంఘాలు,అధికారుల సంఘం ప్రతినిధులతో 38వ సంయుక్త సంప్రదింపుల కమిటీ సమావేశంలో ఆయన ప్రసంగించారు. కార్మిక సంఘాలు సూచించిన విధంగా మెడికల్ అటెండెన్స్ నిబంధనలను సరళతరం చేస్తామని కార్మికులకు, అధికారులకు రావాల్సిన పదోన్నతుల్లో ఎటువంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఒకవేళ ఉద్యోగులకు,అధికారులకు ఛార్జీషీట్లు జారీ అయిన పక్షంలో నిర్ణీత వ్యవధిలో వాటిపై విచారణను పూర్తి చేసేలా చూస్తామన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య,జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్,ప్రాతినిధ్య కార్మిక సంఘం ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్,రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ జనక్ ప్రసాద్ అధికారుల సంఘం అధ్యక్షులు లక్ష్మీపతి గౌడ్,లు సూచించిన అనేక సమస్యలపై సూచనలపై సీఎండీ ఎన్. బలరామ్ సానుకూలంగా స్పందించారు.సంస్థ ప్రగతి పైన భవిష్యత్తు ప్రణాళికలను ఎంతో ఉద్వేగంగా వివరించారు. గతంలో బొగ్గు బ్లాకుల వేలం పాటలో పాల్గొనకపోవడం వల్ల కొత్త బ్లాకులను చేపట్టలేకపోయామని,త్వరలో జరగనున్న సుమారు 100కుపైగా బొగ్గు బ్లాకుల వేలం పాటలో పాల్గొని లాభసాటిగా ఉండే కనీసం 10 బొగ్గు బ్లాకులను కచ్చితంగా సాధిస్తామన్న నమ్మకం ఉందన్నారు.ఈ విధంగా సింగరేణి సంస్థను100 మిలియన్ టన్నుల ఉత్పత్తి సంస్థగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని, ఇందుకు కార్మిక సంఘాలు పూర్తి సహకారం అందించాలన్నారు. ముఖ్యంగా పని సంస్కృతి మెరుగుపడాలని పునరుద్ఘాటించారు.అధికారులు, కార్మికులు షిఫ్ట్ లోని ఎనిమిది గంటల సమయాన్ని పూర్తిగా సద్వినియోగం చేస్తేనే సంస్థకు మనుగడ ఉంటుందని స్పష్టం చేశారు.ప్రమాదాలు జరిగినప్పుడే రక్షణపై చర్చించడం కాదు.. నిరంతంర రక్షణ నియమాలు పాటిస్తూ పనిచేయాలన్నారు.గత ఏడాది కాలంగా రక్షణ పెంపుదలకు తీసుకున్న చర్యలు మంచి ఫలితాలు ఇచ్చాయన్నారు. సింగరేణిని శూన్య ప్రమాద కంపెనీగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు.బొగ్గు మార్కెట్లో నిలబడటానికి వినియోగదారులను మనతో ఉంచుకోవడానికి ఇటీవలనే బొగ్గు ధరను దాదాపు వెయ్యి రూపాయల వరకు తగ్గించడం జరిగిందని, నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. కార్మిక సంఘాలు ఈ అంశాలపై కూడా దృష్టి సారించి తమ వంతుగా సహకరించాలని కార్మికుల్ని చైతన్య పరచాలని ఆయన పిలుపునిచ్చారు.కేవలం బొగ్గు ఆధారిత కంపెనీగా మాత్రమే కాకుండా బహుళ వ్యాపార విస్తరణ చర్యలను సింగరేణి చేపడుతుందని ఆయన వివరించారు.ముఖ్యంగా కీలక ఖనిజాలకు రానున్నకాలంలో మంచి డిమాండ్ ఉండబోతుం దని,దీనిని దృష్టిలో పెట్టుకొని కీలక ఖనిజ అన్వేషణ ఉత్పత్తి కోసం ప్రముఖ జాతీయస్థాయి పరిశోధన సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నట్లు వివరించారు.

**అంతర్జాతీయంగా ఐదు దేశాలకు సింగరేణి..**

దేశంలోని10 రాష్ట్రాల్లో సింగరేణి కార్యకలాపాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు సీఎండీ ఎన్.బలరామ్ వివరించారు.అలాగే చిలీ,బ్రెజిల్, అర్జెంటీనా ఆస్ట్రేలియా వంటి ఐదు దేశాల్లో కీలక ఖనిజ రంగంలో పనిచేయడానికి ప్రణాళికలు రూపొందించినట్లు వెల్లడించారు.సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఇప్పటికే కార్బన్ డయాక్సైడ్ నుండి మిథనాల్ తయారీ విజయవంతమైందని తెలిపారు.అలాగే గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి రంగాల్లో కూడా అడుగుపెట్టనున్నామని 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్లాంటు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఒడిశాలో 2400 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ ఏర్పాటుతో థర్మల్ విద్యుత్ ద్వారా ఏటా గణనీయమైన లాభాలు వచ్చే అవకాశం ఉందని వివరించారు.సింగరేణి సంస్థ అమలు జరిపిన రూ. 1.25 కోట్ల ప్రమాద బీమా పథకం నేడు దేశానికి ఆదర్శంగా నిలవడమే కాకుండా అన్ని సంస్థల్లోనూ అమలు జరపాలని ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి ఆదేశాలు వచ్చాయని వెల్లడించారు.అధికారులకు సంబంధించిన పీఆర్పీ విషయంలోనూ త్వరలో సానుకూల నిర్ణయం రానుందని తెలిపారు.కార్యక్రమానికి ముందుగా డైరెక్టర్(పర్సనల్) గౌతమ్ పొట్రు స్వాగతోపన్యాసం చేయగా డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ,కె. వెంకటేశ్వర్లు,ఎం.తిరుమలరావులు వివిధ అంశాలపై మాట్లాడారు.జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, జీఎం(పర్సనల్) ఐఆర్,పీఎం కవితా నాయుడు, కార్పొరేట్ జీఎంలు పాల్గొన్నారు.

# ఆదివాసీ యువత అన్ని రంగాల్లో రాణించాలి





**ఆదివాసీ బలోపేతానికి ప్రభుత్వం కృషి..**
**ఆదివాసీ యువత సమ్మేళనంలో మధుయాష్కీగౌడ్**

**రాజేంద్రనగర్,నవంబర్11(సూర్యరేఖ)**ఆదివాసీ యువత అన్ని రంగాల్లో రాణించాలని,ఆదివాసీ బలోపేతానికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేయడం జరుగుతుందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్,మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ అన్నారు. ఆదివాసీ గ్రామాల నుంచి వచ్చిన యువత తాము ఎంచుకున్న లక్ష్యం వైపు పట్టుదలతో కృషిచేసి ఉన్నత స్థానాలకు ఎదగాలని పేర్కొన్నారు.మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ సౌజన్యంతో మేరా యువభారత్ ఆధ్వర్యంలో వారం రోజులపాటు జరగనున్న 17వ ట్రైబల్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాంను (ఆదివాసీ యువత సమ్మేళనం)కార్యక్రమం రాజేంద్రనగర్ లోని టీజీసీఏబీ-సీటీఐలో ప్రారంభమైంది. చత్తీస్ఘడ్ ఒడిస్సా జారండ్, మహారాష్ట్ర మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఆదివాసీ యువత హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన సమ్మేళనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత ఐఏఎస్ ఐపీఎస్ డాక్టర్లు,లాయర్లు కావాలన్నా లక్ష్యాలే కాకుండా రాజకీయాల్లోనూ రావాలని సూచించారు. ఆదివాసీ యువతకు రాజ్యాంగం రిజర్వేషన్ కల్పించిందని మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కూడా అమలు కానున్నాయని గ్రామ సర్పంచ్ నుంచి ఎంపీ వరకు పోటీ చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటికీ చాలా ఆదివాసి గ్రామాలలో ఆరోగ్య కేంద్రాలు పాఠశాలలు బస్సు,రోడ్డు సదుపాయాలు లేకపోవడం బాధాకరమన్నారు.దేశ నిర్మాణంలో



ఆదివాసీల పాత్ర ఎంతో ఉందని,వారి శ్రమకు సరిపడా సంపద దక్కటం లేదన్నారు.సామాజిక ఆర్థిక అసమానత నక్సలిజం వైపు ఆ ప్రాంతాల యువత వెళ్తున్నారన్నారు. అందుకే చత్తీస్గడ్, ఒడిస్సా జార?ండ్ రాష్ట్రాలలో ఆదివాసీలకు సంపదలో వాటా దక్కాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఆదివాసి యువత గ్రామస్థాయిలోనే ఆగిపోకుండా ప్రపంచాన్ని చుట్టి రావాలని,తమ ఎదుగుదలతో పాటు తాము పుట్టి పెరిగిన ప్రాంతాలని అన్ని రంగాలలో అభివృద్ధి వైపు నడిపించాలని సూచించారు.హైదరాబాద్ నగరంలో నడుస్తున్న ట్రైబల్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాంలో తమ అభిప్రాయాలను పంచుకోవాలని కొత్త ఆవిష్కరణలతో తమ జీవితాలకు కొత్త బాటలు వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అజయ్ మిశ్రా,మేరా యువ భరత్ స్టేట్ డైరెక్టర్ అన్షుమాన్ ప్రసాద్,రిటైర్డ్ డైరెక్టర్ పి.వైద్యనాథ్ రావు హైదరాబాద్ డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ కుష్బూ గుప్తా,ఎన్ఎస్ఎస్ యూత్ ఆఫీసర్ సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ అభ్యసన ఫలితాల సాధనే ధ్యేయంగా పనిచేద్దాం..

**మన జిల్లాను అగ్రస్థానంలో నిలుపుదాం..**
**జిల్లా విద్యాశాఖ అధికారిచైతన్య జైని,జిల్లా అకాడమిక్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి**




**ఖమ్మంజిల్లా/కల్లూరు,నవంబర్11(సూర్యరేఖ)** నూతనంగా ప్రమోషన్ పొంది శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయ శిక్షణా కేంద్రాలను జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని ఆకస్మికంగా సందర్శించారు సందర్శించారు.2025 సంవత్సరంలో నూతనంగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు,2025 వేసవికాలంలో జరిగిన శిక్షణకు హాజరుకాని ఉపాధ్యాయులు రెండు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమం రెండు సెంటర్స్,లలో మంగళవారం ప్రారంభమైంది.స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్,బయోలాజికల్ సైన్స్,గణితంలకు ఖమ్మం జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశిక్షణ సంస్థ (డైట్)శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ...పదోన్నతి పొంది ఉన్నత పాఠశాలలకు వచ్చిన తర్వాత 6నుంచి10వ తరగతి పాఠ్యపుస్తకాల నేపథ్యంపై అవగాహన పొందుతూ వాటిలో ఉన్నటువంటి కృత్యాల ఆధారంగా,ఎలా కృత్యాధార బోధన చేయాలో రిసోర్స్ పర్సన్లు తగిన రీతిలో మెళకువలు వివరిస్తారు.కాబట్టి భాగస్వామ్య పద్ధతిలో అందరూ పాల్గొని ఈ శిక్షణను విజయవంతం చేయాలని కోరారు.నూతనంగా పదోన్నతి పొందిన ప్రధానోపాధ్యాయులు మరియు స్కూల్ అసిస్టెంట్ సాంఘిక శాస్త్రము ఉపాధ్యాయులకు శాంతినగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిక్షణ తరగతులు ప్రారంభించారు.ఈ శిక్షణ తరగతులను పరిశీలించిన తర్వాత జిల్లా విద్యాశాఖ అధికారిని చైతన్యజైని మాట్లాడుతూ... శిక్షణను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు అభ్యసన ఫలితాలను సాధించడంలో మన జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని కోరారు.ఉన్నత పాఠశాలలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విధను అందించడంలో,అభ్యసన ఫలితాలను సాధించడంలో ఈ శిక్షణ ఉపయోగపడుతుందని,శిక్షణ పొందిన టీచర్స్ తెలిపారు.జిల్లా విద్యాశాఖ అధికారులు సందర్శించి, ఇచ్చిన గైడ్ లైన్స్ వలన అందరూ చైతన్యవంతులు అయ్యారు.ఈ కార్యక్రమంలో సేక్టోరియల్ అధికారి రామకృష్ణ,ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయ శిక్షణార్థులు,రిసోర్స్ పర్సన్లు మరియుడైట్ కాలేజీ సెంటర్ ఇన్చార్జి శ్రీనివాసరావు,శాంతినగర్ స్కూల్ సెంటర్ ఇన్చార్జ్ శ్రీమన్నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## డాన్ బాస్కో స్కూల్ దగ్గర ఉద్రిక్తత

**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ పోలింగ్ నేపథ్యంలో డాన్ బాస్కో స్కూల్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తో పాటు పోలింగ్ కేంద్రంలోకి ఏజెంట్లు వెళ్లారంటూ బీఆర్ఎస్ నేతలు ఆందోళనకు దిగారు. నవీన్ యాదవ్ పోలింగ్ కేంద్రంలోకి వెళ్లినప్పుడు తమ ఏజెంట్లను ఎలా బయటికి పంపిస్తారు అంటూ పోలింగ్ కేంద్రంలో రాగిడి లక్ష్మారెడ్డి, టిఆర్ఎస్ శ్రేణులు ధర్నాకు దిగారు. ఈ నేపథ్యంలో న్ బాస్కో స్కూల్ వద్దకు భారీగా పోలీసులను తరలించారు. బీఆర్ఎస్ శ్రేణులు కుడా భారీగా అక్కడికి చేరుకున్నారు.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి

**మౌలానా అబుల్ కలాం ఆజాద్ యూత్ అధ్యక్షులు ముజహిద్ ఆదిల్**



**జగిత్యాల :** భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివని మౌలానా అబుల్ కలాం ఆజాద్ యూత్ అధ్యక్షులు ముజహిద్ ఆదిల్ అన్నారు. మంగళవారం జగిత్యాల పట్టణంలోని తీన్ ఖని చౌరస్తా వద్ద మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా అబుల్ కలామ్ ఆజాద్ యూత్ ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన చేసిన పోరాటం మరువలేనిదని, దేశ స్వాతంత్ర్యం అనంతరం దేశ మొదటి విద్యా శాఖ మంత్రిగా విశేష సేవలందించి, దేశంలో విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి అనేక చర్యలు చేపట్టారన్నారు. దేశ మహనీయుల జయంతులు, వర్ధంతులు అధికారికంగా నిర్వహిస్తున్నప్పటికీ భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్సవాలు నిర్వహించకపోవడం సరికాదని, రానున్న భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని, జగిత్యాల పట్టణంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ వైస్ చైర్మన్ సిరాజోద్దీన్ మన్సూర్, నాయకులు మీర్ ఖాజీం అలీ, జుబేర్ మాలిక్, రియాజ్, సోహైల్, ఖైసార్, నాజీమ్, నేహాల్, సలావొద్దీన్ మున్నా, అఫ్రోజ్, నహిద్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు

**జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు,పోలీసు జగిలాలు,బాంబ్ డిస్పోజల్ టీం తో తనిఖీలు**

**జగిత్యాల :** కేంద్ర హోం శాఖ దేశవ్యాప్తంగా హై అలర్ట్ ప్రకటించిన నేపద్యంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్స్ పరిధిలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేశారు.ఈ క్రమంలో జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు, రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ లు, జన సమూహం ఎక్కువగా ఉండే పరిసరాల్లో బాంబ్ స్క్వాడ్, పోలీసు జాగిలాలతో విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలో భాగంగా అనుమానాస్పద వస్తువులు, ప్యాకేజీలు, సంచులు లేదా భద్రతకు ముప్పు కలిగించే అంశాలపై ప్రత్యేక తనిఖీ లు నిర్వహించారు.

# 900 సీసీటీవీ కెమెరాల ద్వారా పోలింగ్ స్టేషన్లను ఐసీసీసీ నుండి రియల్టైమ్ మానిటరింగ్






**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్11(సూర్యరేఖ)** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ సరళిని ఐసీసీసీ నుంచి హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ ఐపీఎస్ పరిశీలించారు. డ్రోన్,ల ద్వారా పోలింగ్ స్టేషన్ల వద్ద పరిస్థితిని వీక్షించారు.ఈ సందర్భంగా సీపీ సజ్జనర్ మాట్లాడుతూ... జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగిందని తెలిపారు.ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.మొత్తం 900 సీసీటీవీ కెమెరాల ద్వారా పోలింగ్ స్టేషన్లను ఐసీసీసీ నుండి రియల్టైమ్ మానిటరింగ్ చేస్తున్నట్లు వెల్లడించారు.దేశంలోనే తొలిసారిగా ఈ ఎన్నికకు డ్రోన్ టెక్నాలజీ ద్వారా ఓటింగ్ ప్రక్రియను పర్యవేక్షిస్తున్నట్లు అయన పేర్కొన్నారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మొత్తం 150 డ్రోన్ కెమెరాలను ఉపయోగిస్తున్నామని వారు తెలిపారు.ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జూబ్లీహిల్స్ ప్రజలను కోరారు.

**-ఎన్నికల నియామవళిని ఉల్లంఘించిన పలువురిపై కేసులు..**



జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియామవళిని ఉల్లంఘించిన పలువురిపై హైదరాబాద్ సిటీ పోలీసులు మూడు కేసులను నమోదు చేయడం జరిగింది. ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య రామచంద్రనాయక్, రాందాస్ పై మధురా నగర్ పోలీస్టేషన్లో రెండు కేసులను,మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్,మెతుకు ఆనంద్పై బోరబండ పోలీస్ స్టేషన్లో ఒక కేసు నమోదయ్యాయన్నారు.ఎన్నికల కోడ్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరిస్తున్నట్లు హైదరాబాద్ సిటీ పోలీసులు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విధానంలో ఎన్నికలు శాంతియుతంగా పారదర్శకంగా జరగాలంటే ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తనా నియామవళిని గౌరవించాలని సూచించారు. ఎవరైనా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్లు గమనిస్తే వెంటనే డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## వెలుగుగుట్ట శ్రీమల్లికార్జున దేవాలయంలో దాతలను సత్కరించిన ఆలయ ఈ.వో.పెద్దిగారి శ్రీకాంత్



**ఉప్పల్,నవంబర్11(సూర్యరేఖ)** ఉప్పల్ వెలుగుగుట్ట శ్రీమల్లిఖార్జునస్వామి దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా మూడు వారాలుగా ప్రతి సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా కొనసాగుతున్నాయి. సోమవారం శివపార్వతుల కళ్యాణం భక్తుల కోలాహలం మధ్య ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా సహకరించిన దాతలు విజయకుమార్ సురేష్, రాజు భాయ్,ప్రకాష్,రాకేష్,ఎస్.హరీష్ రావు,జి.ఉమేష్, మందపల్లి శ్రీనివాసరావు,లను మంగళవారం దేవాలయం కార్యనిర్వహణ అధికారి పెద్దిగారి శ్రీకాంత్ ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పెద్దిగారి శ్రీకాంత్ మాట్లాడుతూ...ఆలయంలో జరుగుతున్న కార్యక్రమాలకు ఇతోదికంగా సహాయ సహకారాలు అందిస్తున్న భక్తులకు,దాతలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ కాంగ్రెస్ నేతలు




**ఉప్పల్,నవంబర్11(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం ఎస్.రావునగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి జన్మదిన దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి.రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్,బొజ్జ రాఘవరెడ్డి, రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడ బోయిన గిరిబాబు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విశ్వబ్రాహ్మణ గ్రేట్ హైదరాబాద్ పబ్బోజు అధ్యక్షులు బిక్షపతిచారి,విశ్వబ్రాహ్మణ రామంతపూర్ అధ్యక్షులు పులిమామిడి బాలకృష్ణచారి, రామంతపూర్ విశ్వకర్మ సంఘనాయకులు సుంకోజు నారాయణచారి,వెంకటరమణచారి తదితరులు పావని మణిపాల్ రెడ్డిని ఘనంగా సత్కరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇలాంటి పుట్టినరోజులు పావని మణిపాల్ రెడ్డి మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## ఉప్పల్ శ్రీసరస్వతీ శిశుమందిర్ లో మహిళ ఆచార్యునుల కార్యశాల కార్యక్రమం..



**ఉప్పల్,నవంబర్11(సూర్యరేఖ)**ఉప్పల్ శ్రీసరస్వతి శిశుమందిర్ ప్రాథమిక పాఠశాలలో మేడ్చల్ జిల్లాలో గల ప్రతి సరస్వతి శిశు మందిర్ పాఠశాలల నుండి మహిళ ఆచార్యునుల కార్యశాల మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల శేయోభిలాషి గోనె ప్రభాకర్ రెడ్డి,ఉప్పల్ పాఠశాల అధ్యక్షులు అంకన్నగారి మాధవ రెడ్డి,సలహా సభ్యులు మందుముల అంజిరెడ్డి,కార్యదర్శి మార్తా అనిల్ జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.సమారోప్ కార్యక్రమంలో గుజ్జుల నర్సింహారెడ్డి మాట్లాడుతూ... ఆచార్యుడు సమాజశిల్పి నిరంతరం నేర్చుకుంటేనే విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించగలడని పేర్కొన్నారు. కార్యక్రమంలో కోశాధికారి ఉప్పొజి బలవంతచారి పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో ఎద్దు మృతి..




**సంగారెడ్డిజిల్లా నాగల్ గిద్ద,నవంబర్11(సూర్యరేఖ)** పరిధిలోని షాపూర్ గ్రామశివారులో మంగళవారం విద్యుత్ ఘాతంతో ఎద్దు మృతి చెందింది. గ్రామానికి చెందిన మేస్త్రి.బసప్ప తన వ్యవసాయ పొలంలో ఎద్దు మేపుతుండగా సమీపంలో ఉన్న ట్రాన్స్ఫారం తలిగి విద్యుత్ ఘాతంతో మృతి చెందిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.చనిపోయిన ఎద్దు విలువ సుమారు లక్ష వరకు ఉంటుందని తన ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## డబ్ల్యూఎస్ యు డ్యూయల్ డిగ్రీ కోర్సులకి ఈనెల13న కౌన్సిలింగ్..





**రాజేంద్రనగర్, నవంబర్11 (సూర్యరేఖ)** ఈనెల 13న గురువారం ఉదయం10 గంటలకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం,వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీలు సంయుక్తంగా అందిస్తున్న డ్యూయల్ డిగ్రీ బీఎస్సీ (ఆనర్స్)అగ్రికల్చర్ కోర్సులో ప్రవేశాల కోసం వాక్-ఇన్-కౌన్సిలింగ్ను నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఇ.సి. హెచ్.విద్యాసాగర్ తెలిపారు.అదేరోజు అనగా నవంబర్ 13వ తేదీ (గురువారం) మధ్యాహ్నం రెండు గంటలకు ఎన్నారై/ఎన్నారై ప్రాయోజిత కోటా బీఎస్సీ(ఆనర్స్) అగ్రికల్చర్, బి.టెక్(ఫుడ్ టెక్నాలజీ),బి.టెక్(అగ్రికల్చరల్ ఇంజనీరింగ్), బీఎస్సీ(ఆనర్స్),కమ్యూనిటీ సైన్స్ కోర్సుల్లో సీట్ల భర్తీకి వాక్-ఇన్-కౌన్సిలింగ్ జరగనుందని రిజిస్ట్రార్ పేర్కొన్నారు.ఈ రెండు కౌన్సిలింగ్,లు రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ నేచురల్ రిసోర్సెస్ అండ్ ఎన్విరాన్ మెంట్ ఆడిటోరియంలో నిర్వహించనున్నట్లు విద్యాసాగర్ వివరించారు.ఆసక్తిగల అభ్యర్థులు అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలు,వెబ్ సైట్ లో పేర్కొన్న రుసుముతో కౌన్సిలింగ్ కు హాజరుకావాలని ఆయన సూచించారు.పూర్తి వివరాలు విశ్వవిద్యాలయం వెబ్ సైట్ చూడవచ్చని రిజిస్ట్రార్ తెలిపారు.

## వైభవంగా రేణుకా మాతాకు అభిషేకం





**కొల్చారం,నవంబర్11(సూర్యరేఖ)** ఆదిశక్తి పరాశక్తి రేణుకా ఎల్లమ్మను దర్శించుకుంటే అన్ని శుభాలే కలుగుతాయని కమ్మరి మహేష్ చారి కుటుంబ సభ్యులు అన్నారు.మండల కేంద్రం కొల్చారంలో శ్రీరేణుక ఎల్లమ్మ 5వ వార్షికోత్సవం ఆనంతరం 26వ మంగళవారం ఎనగండ్ల గ్రామానికి చెందిన కమ్మరి మహేష్ చారి కుటుంబ సభ్యులచే శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా ఆలయ అర్చకులు పులుగుర్త నాగరాజు శర్మ మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణగౌడ్ సంఘమేశ్వర్ ప్రభాకర్,టీ. ఆంజనేయులు నాగభూషణం,చౌరిగారి చిన్న రాములు,మాజీ ఎంపీటీసీ కృష్ణగౌడ్,రాజిరెడ్డి భాస్కర్,సంజీవ్ రావు,సాయికుమార్ సుధాకర్ గౌడ్,పాండ్ర వెంకటేష్ వెంకటరమణ పాపగౌడ్, నారాయణ గౌడ్ రామానుజం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కార్వాన్ మార్కండేయ భావనంలో ఉచిత వైద్యశిబిరం

**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్11(సూర్యరేఖ)** కార్వాన్ లో శ్రీ మార్కండేయ భవనంలో 16వ తేదీ ఆదివారం ఉ10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రముఖ వైద్య నిపుణులచే ఉచిత వైద్యశిబిరం నిర్వహించ బడుతోందని కార్వాన్ శ్రీశివ మార్కండేయ స్వామి దేవాలయ ట్రస్ట్,శ్రీ మార్కండేయ భవన్ ట్రస్ట్,కార్వాన్ పద్మశాలి సంఘం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.కార్వాన్ మార్కండేయ భవన్ ట్రస్ట్ వ్యవస్థాపకులు దివంగత సంకూరి రామచంద్రయ్య,కాడిగె పాండయ్యల జ్ఞాపకార్థం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ ఉచిత వైద్యశిబిరం ప్రముఖ వైద్య నిపుణులు జనరల్ సర్జన్ లు,జనరల్ ఫిజిషియన్ ఎండోక్రైనోలజీ,ఆర్థోపెడిక్స్,వెన్ను సమస్యల నిపుణులు కంటి నిపుణులు, గైనకాలజీ (స్త్రీల వైద్య నిపుణులు),చర్మ వైద్య నిపుణులు,పిల్లల వైద్య నిపుణులు,గుండె వైద్య నిపుణులు,దంత వైద్య నిపుణులు పాల్గొని ఉచిత సేవలు అందిస్తారని కార్వాన్ పరిసర ప్రాంతాల బస్తీల ప్రజలు ఉచిత




వైద్యశిబిరంలో పాల్గొని ఉచిత ఆరోగ్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ ఉచిత వైద్యశిబిరంలో శ్రీశివ మార్కండేయ స్వామి దేవాలయ ట్రస్ట్ కార్వాన్,శ్రీమార్కండేయ భవన్ ట్రస్ట్ కార్వాన్,కార్వాన్ పద్మశాలి సంఘం,పద్మశాలి సంఘం యువజన సంఘం,పద్మశాలి మహిళా సంఘం కార్వాన్ వారి సహాయ సహకారంతో ఉచిత వైద్యశిబిరం నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు.

# సిఐటీయు రాష్ట్ర 5వ మహాసభలను జయప్రదం చేయండి

**కార్మిక చట్టాల పరిరక్షణకు సమరశీల పోరాటాలు చేయాలి..**
**హమాలిలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి..**



**కొల్చారం,నవంబర్11(సూర్యరేఖ)** డిసెంబర్ 7,8,9 తేదీలలో మెదక్ పట్టణంలో జరిగే సిఐటీయు రాష్ట్ర 5వ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటీయు జిల్లా కోశాధికారి కే నర్సమ్మ పిలునిచ్చారు.మంగళ వారం కొల్చారం మండల కేంద్రంలో మంగళ వారం హమాలీ యూనియన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కార్మికుల సంక్షేమం కోరే,హక్కుల చట్టాల పరిరక్షణ కోసం అన్ని రంగాల కార్మికులు సమరశీల పోరాటాలు నిర్వహించాలని తెలిపారు.కార్మికుల హక్కుల చట్టాలను నిర్వీరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని,దానికి రాష్ట్ర ప్రభుత్వం వత్తాసు పలుకుతుందని ఆరోపించారు.8 గంటల పని విధానాన్ని తొలగించి 10 గంటల పని విధానాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు.కార్మికుల హక్కులు సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన4లేబర్ కోడ్లను రద్దుచేసి కార్మికుల చట్టాలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ధ్వజమెత్తారు. చట్టాలను కాపాడుకునేందుకు కార్మికులు పోరాటాలు నిర్వహించాలని సూచించారు.కార్మిక చట్టాలు సక్రమంగా అమలు కాకుండా ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయని అందులో భాగంగానే కార్మికశాఖ అధికారులను తనిఖీలు చేయకుండా అడ్డకుంటున్నారని విమర్శించారు. కార్మికులతో చేయించుకుంటున్నారన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న అగ్రిమెంట్లు, ప్రమాద బీమా లాంటి సంక్షేమ పథకాలు నిర్వీరమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికులు సంఘటితంగా ఉండి సంఘాలు ఏర్పాటు చేసుకొని హక్కుల సాధన కోసం చట్టాల పరిరక్షణ కోసం బలమైన పోరాటాలు చేయాలన్నారు. కార్మికుల సంక్షేమం కోసం సిఐటియు అండగా ఉంటుందన్నారు. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా అసంఘటిత రంగంలో పనిచేసే అమాలీలందరికీ పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తూ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఇల్లు లేని పేదలందరికీ ఇంటి స్థలం మరియు ఇంటి నిర్మాణానికి రాష్ట్రం రూ.5 లక్షలు కేంద్రం రూ.5లక్షలు ఆర్థిక సహకారం అందించాలనీ డిమాండ్ చేశారు.మూడు రోజుల పాటు జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని,7వ తేదీన బహిరంగ సభకు జిల్లాలోని కార్మిక వర్గం అందరూ తప్పకుండా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు కిష్టయ్య నాయకులు కృష్ణ,మల్లేశం, సత్తయ్య ,రామకృష్ణ ,మహేందర్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో నస్కల్ గ్రామవాసి మృతి..



**నిజాంపేట,నవంబర్11 (సూర్యరేఖ)**మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన లాల గౌడ్,రామాయంపేటలో అతని హెూటల్ వద్ద విద్యుత్ షాక్ తో మరణించడం జరిగింది.గతంలో ఆయన దళ సభ్యుడిగా పనిచేసి జనజీవన స్రవంతిలో కలిసి జీవనోపాధిగా క్రరీస్ పాయింట్ హెూటల్ పెట్టుకొని జీవనం కొనసాగిస్తున్నాడు.అలాగే (బీబీజీ) రియల్ ఎస్టేట్ లో ముఖ్య ఏజెంట్గా పనిచేసి ఎంతో మంది ప్రేమానురాగాలు పొందిన ఆయన మరణం జీర్ణించుకోలేకపోతున్నామని స్నేహితులు శోభసముద్రంలో మునిగారు.అలాగే వివిధ పార్టీల నాయకులు లాలాగౌడ్ ఆత్మశాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## నగరంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు..



**నిజాంపేట,నవంబర్11(సూర్యరేఖ)**మండల పరిధిలోని నగరం గ్రామంలో మంగళవారం పాక్స్ రామాయంపేట సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ఆరీఫ్ హుస్సేన్ పరిశీలించారు. వడ్ల కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పాత్లోత్ బాబు,కేతావత్ సురేష్,రైతులు తదితరులు ఉన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గంలో 50మంది ఆటో డ్రైవర్లకు కొత్త ఆటోలు అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,నవంబర్11(సూర్యరేఖ)**ఉప్పల్ నియోజకవర్గంలోని 50 మంది ఆటో డ్రైవర్లకు ప్రభుత్వ స్కీంజీవో నెంబర్ 263 కింద వచ్చిన కొత్త ఆటోలను ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఆటో డ్రైవర్లకు రిబ్బన్ కట్ చేసి మంగళవారం డ్రైవర్లకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రభుత్వ పరంగా వచ్చే అవకాశాలను ఆటో డ్రైవర్లు వినియోగించుకోవాలని సూచించారు.ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆటో డ్రైవర్లకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం బిఆర్ టియు కాప్రా అధ్యక్షులు రామాంజనేయులు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య, కార్పొరేటర్ దేవేందర్,హమాలీ శ్రీనన్న బిఆర్ టియు రాష్ట్ర కార్యదర్శి మహేష్ దేశపాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ పాండునాయక్, సిహెచ్. సాయికుమార్,సిహెచ్, శ్రీనివాస్ యాదవ్ శ్రీరామ్ నాయక్,ఎర్రం శ్రీనివాస్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎంఐఎం పార్టీ అధ్యక్షులు న్యాయవాది మొహీద్ పటేల్



**నారాయణఖేడ్,నవంబర్11(సూర్యరేఖ)**కింగ్స్ ఫంక్షన్ హాల్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణానికి చెందిన మొహమ్మద్ అన్వార్ కుటుంబాన్ని నారాయణఖేడ్ ఎంఐఎం పార్టీ కార్యాలయంలో కలుసుకుని ఎంఐఎం అధ్యక్షులు న్యాయవాది మొహీద్ పటేల్ పరమర్శించారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసి సానుభూతి తెలిపారు.బాధిత కుటుంబానికి ఎంఐఎం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మొహీద్ పటేల్ భరోసా ఇచ్చారు.

# ఖేడ్ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాలలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం





**సంగారెడ్డి జిల్లా/నారాయణఖేడ్,నవంబర్11 (సూర్యరేఖ)** పట్టణంలోని మైనారిటీ బాలుర ఉన్నత పాఠశాలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు దీనికి ముఖ్యఅతిథిగా నారాయణఖేడ్ ముస్లిం యాక్షన్ కమిటీ అధ్యక్షులు మైనోద్దీన్ ఖురేషీ, ప్రధాన కార్యదర్శి తాహేర్ అలీ మరియు సభ్యులు హాజరయ్యారు.తాహేర్ అలీ మాట్లాడుతూ... మౌలానా అబుల్ కలం ఆజాద్ గొప్ప విద్యా వేత్త అనీ,ఆయన జన్మదిన సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవంగా మరియు మైనారిటీ వెల్ఫేర్ డేగా జరుపుకుంటారనీ ఆయన సేవలను స్మరించుకుంటూ పిల్లలు కూడా మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలాని కోరారు. పాఠశాల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుగా పి.రమేష్ (ఆర్ట్ /క్రాఫ్ట్),జహంగీర్ (సెక్యూరిటీ గార్డు)లను ముస్లిం యాక్షన్ కమిటీ సభ్యులు శాలువతో సత్కరించారు.సోసైటీ జిల్లా స్థాయి స్పార్క్ ఫెస్ట్ లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రాములు పాఠశాల/కళాశాల కోఆర్డినేటర్ జాకీర్,సంజీవ్ నాయక్, ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ ముస్లిం యాక్షన్



కమిటీ అధ్యక్షులు మైనోద్దీన్ ఖురేశి,యునుస్, అజీమ్,ఇతర కాంగ్రెస్ నాయకులు,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా ధన్వడలో యూనియన్ బ్యాంక్ వార్షికోత్సవ వేడుకలు..





**ధన్వాడ,నవంబర్11 (సూర్యరేఖ)**ధన్వాడ యూనియన్ బ్యాంక్ లో మంగళవారం యూనియన్ బ్యాంక్ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. యూనియన్ బ్యాంకు ఏర్పాటు చేసి మంగళవారం నాటికి 107 సంవత్సరాలు కావస్తుండడంతో ధన్వాడ యూనియన్ బ్యాంక్ సిబ్బంది వేడుకలు నిర్వహించుకొని కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ రాణా ప్రతాప్,సిబ్బంది ప్రకాష్, రమేష్,రామాచారి బ్యాంకు వినియోగదారులు గాజుల నారాయణస్వామి,మార్కెట్ యాడైరెక్టర్ లక్ష్మయ్యగౌడ్,తో పాటు పలువురు పాల్గొన్నారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం ఆదర్శనీయం






అదనపు కలెక్టర్ నగేష్

**మెదక్,నవంబర్11(సూర్యరేఖ)** అబుల్ కలాం137ఆజాద్ జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో మంగళవారం మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంబంధిత అధికారులు సిబ్బందితో అదనపు కలెక్టర్ నగేష్ అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఆజాద్ జయంతి రోజును జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహిస్తారని తెలిపారు. దేశంలోని విద్యాభివృద్ధికి బాటలు వేసిన మొదటి దేశ విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని కొనియాడారు.జర్నలిజంలో అపార అనుభవంతో ఉర్దూ పత్రికను నెలకొల్పి సమాజం లో నెలకొన్న రుగ్మతలను రూపుమాపేందుకు కృషి చేశారని చెప్పారు.కేంద్ర విద్యాశాఖా మంత్రిగా పని చేసి విద్యావ్యవస్థలో గణనీయమైన మార్పులు తీసుకవచ్చారని వివరించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు,జడ్పీ సీఈఓఎల్లయ్య,ఇన్చార్జి మైనారిటీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి,కలెక్టరేట్ అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్లు పూర్తి చేయాలి





అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

సిసిఐ పత్తి కొనుగోలు,ధాన్య కొనుగోలు కేంద్రాలను తనిఖీలు చేసిన అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం జిల్లా/తల్లాడ/కల్లూరు11(సూర్యరేఖ)** రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా పత్తి,ధాన్య కొనుగోళ్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.మంగళవారం తల్లాడ, కల్లూరు మండలాల్లో అదనపు కలెక్టర్ పర్యటించి సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలు,ధాన్య కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి,కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, తల్లాడ మండల కేంద్రంలో సిసిఐచే ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు.పత్తి కొనుగోళ్లను పరిశీలించి,ట్యాబ్ ఎంట్రీ,పంట నమోదులను తనిఖీ చేశారు. కొనుగోలుకు వచ్చిన పత్తిని తేమ యంత్రంతో తేమ శాతం పరిశీలన పరిశీలించారు.రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారులు రైతులకు సహకరించి,కొనుగోలు ప్రక్రియ సజావుగా చేపట్టాలన్నారు.తల్లాడ లోని వెంకట పద్మావతి రైస్ మిల్ ను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ధాన్యం దిగుమతి,ట్రక్ షీట్ల నమోదుకు పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే అన్లోడ్ చేసుకోవాలని మిల్లర్ కు సూచించారు.అదనపు కలెక్టర్ తన పర్యటనలో తల్లాడ మండలంలోని నూతనకల్,రంగంబంజర, కల్లూరు మండలం లోని లింగాల,పుల్లయ్య బంజర గ్రామాల్లో ఏర్పాటుచేసిన ధాన్య కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి,కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు.రోజుకు ఎంతమేర ధాన్యం కేంద్రాలకు వస్తున్నది,ఎంతమేర రవాణా చేస్తున్నది,రైతులకు కల్పిస్తున్న వసతుల గురించి ఆరాతీశారు.రైతులతో మాట్లాడి,కొనుగోళ్లలో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.తేమ శాతం చూసుకొని కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకొని రావాలని రైతులను కోరారు.అధికారులు రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాబ్ ఎంట్రీ వెంట వెంటనే చేపట్టాలని, రైతులకు వారి ధాన్య మొత్తం అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.అదనపు కలెక్టర్ పర్యటన సందర్భంగా జిల్లా సహకార అధికారి గంగాధర్,జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాలశాఖ జిల్లా మేనేజర్ శ్రీలత,కల్లూరు తహసిల్దార్ పులి సాంబశివుడు అధికారులు తదితరులు ఉన్నారు.

# నిజాంపేటలో ప్రకృతి వైద్య శిబిరం ప్రారంభం





5రోజులపాటు కొనసాగే

ఈ వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..

**నిజాంపేట,నవంబర్11(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని ఆర్యవైశ్యభవన్ లో రామాయంపేట లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ప్రకృతి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గవర్నర్ అమర్నాథ్,స్పెషల్ గెస్ట్ ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ టి,వి,కే,చారి,హాజరై వారి చేతుల మీదుగా శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఉరుకుల పరుగుల జీవితాలో ఏప్పుడు ఏ విధంగా రోగాలు సంభవిస్తాయో తెలియని,పరిస్థితిలో జీవిస్తున్నామన్నారు.ఈ ప్రకృతి వైద్య చికిత్స శిబిరంలో ఎలాంటి రోగ నైనా నయం చేసుకోవచ్చని ఈ వైద్య శిబిరం ఐదు రోజులపాటు కొనసాగిస్తామన్నారు.మీ ఆరోగ్య సమస్యలు పరిష్కరించేందుకు సభ్యత రూసమును 200 చెల్లించి వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని ఈ చక్కటి అవకాశాన్ని నిజాంపేట మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ శ్రీనివాస్,ఎస్సైరాజేష్, ఎంఈఓ యాదగిరి,బ్లడ్ ఆర్గాన్ చైర్ పర్సన్ రాజశేఖర్ రెడ్డి,కైలాసం,రామయంపేట లయన్స్ క్లబ్ అధ్యక్షులు దేమే యాదగిరి,సెక్రెటరీ జీడి తిరుపతి గౌడ్,కోశాధికారి జిపి స్వామి ఉపాధ్యక్షులు బూరుగుపల్లి శివకుమార్ అజ్గర్,బట్ట




మహేష్,ఆముద రాజు ఆరోగ్యమే మహాభాగ్యం టీం సభ్యులు చల్మేటి నరేందర్,సిద్ధరాంరెడ్డి,జాల పోచయ్య వినయ్ గౌడ్,వెంకటేష్ గౌడ్ కె.నరేందర్, తిరుపతి,మాజీ సర్పంచ్ కొమ్మట సత్యనారాయణ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు హెవెన్ ఆఫ్ హెూప్ హైస్కూల్ విద్యార్థులు ఎంపిక..



**మందమర్రి,నవంబర్11(సూర్యరేఖ)**మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గల హెవెన్ ఆఫ్ హెూప్ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి అండర్17 ఫుట్బాల్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ కార్లిన్ విగ్, ఔట్రీచ్ మ్యాప్ డైరెక్టర్ పాల్ విగ్,లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బాలుర విభాగం నుండి సాహస నోహా విగ్,మహేష్, గిరిధర్,రంజిత్,లు అలాగే బాలికల విభాగం నుండి రిషిత,అలక్షిత, రత్నకుమారి,వైష్ణవి రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.ఈ నెల14 నుండి16 తారీకు వరకు నల్గొండ జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీల్లో వీరు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తమలోని నైపుణ్యాన్ని ప్రదర్శించేలా విద్యార్థులకు మెలకువలు నేర్పుతూ, క్రీడల్లో రాణించడానికి కారణమైన పీఈటి గాలి పెల్లి సురేందర్,ను ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

### విశిష్ట సేవలందించిన పాకో మార్షల్ ఆర్ట్స్ సెల్ఫ్ అకాడమీకి అరుదైన పురస్కారం..




**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్11(సూర్యరేఖ)** మార్షల్ ఆర్ట్స్ సెల్ఫ్ డిఫెన్సె లో వేలాది మంది విద్యార్థులకు శిక్షణలు ఇచ్చానని పాకో మార్షల్ ఆర్ట్స్ సెల్ఫ్ డిఫెన్సె అకాడమీ ఓ.ఎస్.యూ ఫౌండర్ ప్రెసిడెంట్,టెక్నికల్ డైరెక్టర్ సైయ్యద్ ఇఫ్తేకార్ హుస్సేన్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంగళవారం శంషాబాద్ లోని సర్కిల్6రెస్టారెంట్ హాల్ లో ప్యూపిల్స్ ఛాయస్ అవార్డ్స్ ప్రధానోత్సవ కార్యక్రమంలో విశిష్ట సేవలందించిన పాకో మార్షల్ ఆర్ట్స్ సెల్ఫ్ డిఫెన్సె అకాడమీకి బెస్ట్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇన్ ఇండియా అవార్డును నిర్వాహకులు సోహైల్ మెమన్ చేతుల మీదుగా పాకో డైరెక్టర్ సైయ్యద్ ఇఫ్తేకార్ హుస్సేన్ అందుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సైయ్యద్ ఇఫ్తేకార్ హుస్సేన్ మాట్లాడుతూ...యువత ఆత్మ రక్షణ కోసం యువత మార్షల్ ఆర్ట్స్ సెల్ఫ్ డిఫెన్సె నేర్చుకోవాలని సూచించారు.

### బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చి తక్షణమే అమలు చేయాలి..



**బెల్లంపల్లి,నవంబర్11(సూర్యరేఖ)** బీసీలకు విద్య ఉద్యోగాలు స్థానిక సంస్థల్లో42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని రాజ్యాంగబద్ధంగా నిలదొక్కుకునేందుకు దానిని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి అమలు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి సభ్యులు డిమాండ్ చేశారు.ఈ మేరకు మంగళవారం బెల్లంపల్లి తహశీల్దార్ కృష్ణకు వినతి పత్రం అందజేశారు.జిల్లా కో-కన్వీనర్ రామస్వామి మాట్లాడుతూ... "రాష్ట్ర ప్రభుత్వం బీసీల ఆర్థిక,సామాజిక,విద్యా అభివృద్ధి కోసం తీసుకున్న రిజర్వేషన్ నిర్ణయం అమలులోకి రావాలంటే కేంద్రం తక్షణమే తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చే ప్రక్రియను పూర్తి చేయాలి,లేకపోతే ఇది చట్టపరమైన సవాళ్లను ఎదుర్కొనే ప్రమాదం ఉంది,"అని పేర్కొన్నారు.రానున్న శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సమితి సభ్యులు బీసీల హక్కుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ముమ్మరం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సమితి నాయకులు శ్రీకాంత్,సుధాకర్,రాజు,లింగారెడ్డి, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ 100 వసంతాల సభను జయప్రదం చేయండి






సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు.

**ఖమ్మం జిల్లా/కల్లూరు11(సూర్యరేఖ)**కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని సిపిఐ మండల నాయకుల ఆధ్వర్యంలో దేశ స్వతంత్రం కోసం దున్నేవాడికే భూమి కావాలని,భూమి కోసం భుక్తి కోసం పీడిత జన విముక్తి కోసం కార్మిక వర్గ రక్షణ కోసం కష్టజీవులకు అండగా 100 సంవత్సరాల క్రితం 1925 డిసెంబర్ 26వ తారీఖున ఏర్పడిన భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ఉత్సవ బహిరంగ సభ డిసెంబర్ 26వ తేదీ 5 లక్షల మందితో నిర్వహించబడుతుందని దీన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు పిలుపునిచ్చారు. కల్లూరులో బహిరంగ సభ నిమిత్తం విరాళాలు వసూలు చేస్తూ కల్లూరులో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... భారతదేశంలో 100 సంవత్సరాలు గలిగిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని దేశం కోసం దేశ ప్రజల కోసం రైతుల కోసం ఎందరో అమరవీరులు త్యాగాలతో వంద సంవత్సరాలుగా ముందు సాగుతున్న కమ్యూనిస్టు పార్టీని ఆదరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగం పెరిగిపోయిందని సామాన్యుడు బతకలేని పరిస్థితిలో ధరలు పెరిగిపోయాయని దేశంలో విచ్ఛిన్నకర శక్తులు దేశ రాజ్యాంగానికి ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే పద్ధతుల్లో పరిపాలన సాగుతుందని లౌకిక భారతదేశాన్ని కాపాడుకోవడానికి కమ్యూనిస్టు పార్టీ ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసిందని రానున్న కాలంలో కమ్యూనిస్టు పార్టీని మరింత బలోపేతం చేయటం ద్వారా ఈ దేశంలో కార్మిక వర్గ రాజ్య స్థాపన కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ జిల్లా ఉపాధ్యక్షులు వేమురాంబాబు, సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు పాల్గొన్నారు

# కరెంట్ షాక్ తో హనుమాన్ భక్తుని మృత్యువాత





**రామాయంపేట,నవంబర్11(సూర్యరేఖ)**రామాయంపేట ఉమ్మడి మండలంలోని నస్కల్ గ్రామానికి చెందిన బక్కన్నగారి లాలాగౌడ్(53) కరెంట్ షాక్ తగిలి మృత్యువాత పడ్డాడు. రామాయంపేట పట్టణంలోని మెదక్ రోడ్ వద్ద ఆయన నడుపుతున్న హోటల్ సమీపంలో ఈ విషాదం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తేలాలాగౌడ్ వినయ్‌తో కలిసి హోటల్ పక్కన ఉన్న షెడ్‌కు ఆనుకుని ఉన్న సపోర్ట్ స్టాండ్‌ను పట్టుకోగా అకస్మాత్తుగా కరెంట్ షాక్ తగిలింది.దాంతో లాలాగౌడ్ కుప్పకూలగా,వెంటనే స్పందించిన వినయ్ తన మెడలోని టవల్‌తో ఆయనను పైకి లాగాడు. అయితే అప్పటికే లాలాగౌడ్ మృతి చెందినట్లు తేలింది.ఈ ఘటన సమయంలో ఇద్దరూ హనుమాన్ మాలలు ధరించి ఉన్నట్లు స్థానికులు తెలిపారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

**విప్లవ బాట నుంచి భక్తి మార్గం..**

ఒకప్పుడు విప్లవ మార్గంలో నడిచిన లాలాగౌడ్, జీవిత స్రవంతిలో చేరి భక్తి మార్గం పట్టారు. పీపుల్స్ వార్ మిలిటెంట్ స్థాయి నుంచి దళ కమాండర్ స్థాయికి ఎదిగిన ఆయన 1995లో పోలీసుల చెరలో పడ్డారు. ఆ తరువాత సామాన్య జీవితాన్ని అంగీకరించి, రియల్ ఎస్టేట్ వ్యాపారంలోకి అడుగుపెట్టారు. అనంతరం 2023లో రామాయంపేట మెదక్ రోడ్డుపై హనుమాన్ ఆలయాన్ని నిర్మించి, భక్తి మార్గంలో పూర్తిగా నిమగ్నమయ్యారు. ఇటీవల హోటల్ వ్యాపారాన్ని ప్రారంభించి స్థిరపడుతున్న సమయంలో ఈ దుర్ఘటన చోటుచేసుకోవడం చుట్టుపక్కల ప్రజలను షాక్‌కు గురి చేసింది. బారీగా తరలివచ్చిన నేతలు, స్నేహితులు లాలాగౌడ్ మృతి వార్త తెలిసి పెద్ద సంఖ్యలో నాయకులు, స్నేహితులు, అభిమానులు విచారం వ్యక్తం చేశారు. స్వగ్రామమైన నస్కల్‌లో నిర్వహించిన అంత్యక్రియల్లో టీపీసీసీ కార్యదర్శి సుప్రభాత్ రావు, కాంగ్రెస్, టీఆర్ఎస్ నేతలు సరాఫ్ యాదగిరి, రమేష్ రెడ్డి, దేమే యాదగిరి, చింతల స్వామి, శ్రీధర్ రెడ్డి, గజవాడనాగరాజు, లింగం గౌడ్, కొమ్మాట సత్యనారాయణ, గాండ్ల విఠల్, మున్సిపల్ మాజీ చైర్మన్ జితేందర్ గౌడ్, భాదె చంద్రం, అహ్మద్, నిజాంపేట మండలం టీఆర్ఎస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

# నిజాంపేటలో డిసిసి బ్యాంకు ఏర్పాటు కోసం బ్యాంకు అధికారుల పర్యవేక్షణ



**నిజాంపేట,నవంబర్11(సూర్యరేఖ)**మండల కేంద్రంలో డిసిసి బ్యాంకు ఏర్పాటు చేయడం కోసం బ్యాంకు అధికారులు మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేసి రైతుల అభిప్రాయాలను సేకరించడం జరిగింది.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ...మండల కేంద్రంలో డిసిసి బ్యాంకు ఏర్పాటు చేయడం అత్యవసరమని రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.మండల ఏర్పడి దాదాపు పది సంవత్సరాలు అవుతున్నప్పటికీ మండల కేంద్రంలో గ్రామీణ బ్యాంకు ఒక్కటే ఉండడం వలన రైతులకు వ్యాపారస్తులకు అనేక ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. ఉమ్మడి రామాయంపేట మండలంలో అనేక బ్యాంకులు ఉన్నాయని,వాటి వలన అనేక ఇబ్బందులకు గురవుతున్నామని పేర్కొన్నారు.నిజాంపేటలో నాలుగు బీడీ కంపనీలు ఉన్నాయని,రైస్ మిల్లులు 10,మండలంలో దాదాపు 8జిల్లా పరిషత్ హైస్కూలు,లు ఒక ఎస్సీ బాలుర హాస్టల్,మండల పరిధిలోని చుట్టుముట్టు గ్రామాలను కలిపి దాదాపు 50 గ్రామాల వరకు ఉంటాయన్నారు. బీడీ కంపెనీ లో నుండి దాదాపు 20 బీడీల లారీలు పూనా ముంబై గుజరాత్ మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాలకు రవాణా అవుతుంటాయని తెలిపారు.డిసిసి బ్యాంకు ఏర్పాటు చేసినట్లయితే బ్యాంకు లావాదేవీలు రైతులకు అప్పులు,క్రాఫ్ లోన్లు,వ్యాపార పరంగా లోన్లు ఇవ్వడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. సంబంధిత అధికారులు మండల కేంద్రంలో డిసిసి బ్యాంకు ఏర్పాటు చేయాలని రైతులు కోరారు.ఈ కార్యక్రమంలో డిజిఎం విశ్వేశ్వర్ రామాయంపేట బ్రాంచ్ మేనేజర్ శ్వేత,ఫీల్డ్ ఆఫీసర్ రాజు,ఏపిఎం అశోక్ సొసైటీ చైర్మన్ బాపురెడ్డి,గ్రామ కార్యదర్శి నర్సింలు గాండ్ల విటల్,వెంకటేష్ గౌడ్, మహేందర్ బాబు శనగపల్లి రాజ్యం,మధుసూదన్ రెడ్డి,భూపతిరెడ్డి,అందే స్వామి,మావురం రాజు, కొమ్మాట సుధాకర్,దేశెట్టి లింగం,బక్కన్నగారి లింగం గౌడ్,తదితరులు పాల్గొన్నారు...

## లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి..

పోలీసు శాఖ విజ్ఞప్తి



**బెల్లంపల్లి,నవంబర్11 (సూర్యరేఖ)**న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లోక్‌అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని బెల్లంపల్లి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చహనోక్ అన్నారు. జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమం లో భాగంగా శనివారం లోక్‌అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,తమ వివాదాలను రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.పెండింగ్‌లో ఉన్న కేసులను తగ్గించేందుకు లోక్‌ఆదాలత్ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతున్నదన్నారు.రాజీ చేసుకుని ముందుకు సాగితే జీవితం అనందంగా ఉంటుందన్నారు.వివిధ కేసులు ఉన్న వ్యక్తులు రాజీ మార్గంగా పరిష్కరించుకోవాలని సూచించారు. సమయం వృదాకాకుండ ఉంటుందన్నారు.ప్రభుత్వ న్యాయ చట్టంను అందరూ గౌరవించి,నియమ నిబంధనలు పాటించాలన్నారు.ఎవరూ ప్రతీకారాలకు పోకుండా సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుని స్నేహభావంతో మెలగడానికి ఈ అదాలత్ ఎంతో దోహదపడుతుందన్నారు.ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని,కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం ఉంటుంది.ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దీనికోసం ఫిర్యాదుదారుడు,నేరస్తుడు ఇద్దరు తమ యొక్క ఆధార్ కార్డులని తీసుకుని పోలీసు స్టేషన్‌కి రావాల్సిందిగా కోరారు.

## ఏరియా ఆసుపత్రిని ఏర్పాటుచేయాలని అర్థనగ్న ప్రదర్శన..




**నారాయణపేటజిల్లా ప్రతినిధి, నవంబర్11(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఏరియా ఆసుపత్రిని పునఃప్రారంభించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నేతలు అర్థనగ్న ప్రదర్శన నిర్వహించి నర్సిరెడ్డి కూడలిలో ధర్నా నిర్వహించారు.ఆసుపత్రిని10 కిలోమీటర్ల దూరంలో ఉన్న జిల్లా ఆసుపత్రిని తరలించడం సరైందికాదని,వెంటనే ఆసుపత్రిని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ మాట్లాడుతూ...స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ అయినప్పటికీ ఇక్కడి ప్రజల ఆరోగ్యంపై,వైద్యంపై నిర్లక్ష్యంగావ్యవహరించడం సరైంది కాదని అన్నారు. గతంలో బీజేపీ నిరహార దీక్ష చేయడంతో ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని ప్రకటించారని,ఆరు నెలలు దాటిన ఇంతవరకు ఏర్పాటు చేయలేదని అన్నారు. జిల్లా అధ్యక్షుడు సత్యయాదవ్ మాట్లాడుతూ...ఆసుపత్రి ఏర్పాటుచేయని పక్షంలో ఉద్యమాలు ఉదృతం చేస్తామని బీజేపీ నేతలు హెచ్చరించారు.

## జాతీయ స్థాయిలో ప్రతిభచాటాలి..

స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**నారాయణపేటజిల్లా ప్రతినిధి,నవంబర్11(సూర్యరేఖ)** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించి, జాతీయస్థాయిలో ప్రతిభ చాటాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగువార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో జరిగిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకల అనంతరం స్థానికమైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో మైనారిటీస్ వెల్ఫేర్ డే జాతీయ విద్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అదనపు కలెక్టర్ బహుమతుల ప్రధానం చేశారు.ఆటల పోటీలలో క్రికెట్ లో ప్రథమ బహుమతి నిరజ్ చోప్రాటీమ్,వాలీబాల్ లో ప్రథమ బహుమతిమిల్కసింగ్ టీమ్,అలాగే రాష్ట్ర స్థాయి క్రీడలలో ప్రతిభ కనబరచిన(200మీటర్ రన్నింగ్ లో) ఆరిఫ్ చెస్ లో అఖిలేష్ రెడ్డి ఖోఖోలో నవీన్ కుమార్, నరేష్,వాలీ బాల్ లో అక్షయ్,జావెలిన్ త్రో, ముజమ్మిల్,400మీటర్ రన్నింగ్ చరణ్,కార్తీక్, 1500 మీటర్ల రన్నింగ్ లక్ష్మీకాంత్,లను మెడల్,లతో సత్కరించి అభినందించారు.అలాగే పైస్థాయి పోటీలలో ఇంకా మెరుగైన ప్రతిభ చూపాలని ప్రోత్సాహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి ఎం.ఏ.రషీద్ మైనారిటీ జూనియర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలి





ఏరియా జిఎం రాధాకృష్ణ

**మందమర్రి,నవంబర్11(సూర్యరేఖ)** సింగరేణి ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే తన కుటుంబం కూడా బాగుంటుందని,కుటుంబం బాగున్నప్పుడే సమాజం బాగుంటుందని తద్వారా, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరం కృషి చేసిన వారం అవుతామని ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ అన్నారు. ఏరియాలోని సీఈఆర్ క్లబ్ లో మంగళవారం నిర్వహించిన మిషన్ హెల్ది సింగరేణి,ప్రాచీన యోగ దినచర్య,15 సంవత్సరాల శాస్త్రీయ పరిశోధన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు తమ ఆహారపు అలవాట్లను మార్చుకోవాలని మంచి ఆహారపు అలవాట్లు నేర్చుకోవడం నేటి యువతపై ఆధారపడి ఉందన్నారు.శారీరక శ్రమ,ఆటలతో పాటు యోగాను కూడా జీవితంలో ఒక భాగంగా అలవాటు చేసుకోవాలని కోరారు.అనంతరం యోగ శిక్షకులు షణ్ముఖ శివచంద్ర (హైద్రాబాద్) ప్రాచీన యోగా వివరాలు,నిత్య జీవితంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను,ఆహారపు అలవాట్లను ఉద్యోగులకు వివరించి,తప్పక పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జి.లలిత ప్రసాద్, ఏఐటియుసి బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, జీవీటీసీ మేనేజర్ టీ శ్రీధర్,జీవీటీసీ శిక్షకులు అశోక్, డివైపిఎం అసిఫ్ సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, సీనియర్ సెక్యూరిటీ అధికారి రవి,ఉద్యోగులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం రైతులను ప్రణాళిక ప్రకారం దివాలా తీయిస్తుంది

కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నవంబర్ 26 దేశవ్యాప్త ప్రదర్శనలు..

తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబునిబంధనలు సడలించి పత్తి,ధాన్యం కొనుగోలు చేయాలి..

జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ రైతు సంఘం ఖమ్మం డివిజన్ అధ్యక్షకార్యదలు గా చిలకల వెంకటేశ్వర్లు,ఎస్ కె.మీరా ఎన్నిక





**ఖమ్మం జిల్లా/కల్లూరు,నవంబర్11(సూర్యరేఖ)** కేంద్ర ప్రభుత్వం రైతులను ప్రణాళిక ప్రకారం దివాలా తీయిస్తుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. మంగళవారం ఖమ్మం రామకృష్ణ భవన్ లో చిలకల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతు సంఘం ఖమ్మం డివిజన్ మహాసభలో రాంబాబు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో ఆత్మనిర్భర్ భారత్,వికసిత్ భారత్ నిర్మాణం పేరుతో అనేక సంస్కరణలు తీసుకువస్తుందని,ఈ సంస్కరణలు కార్పొరేట్ సంస్థల లాభాల,ప్రయోజనాలు కోసం తప్ప రైతుల నష్టాలు,కష్టాలు పరిష్కారం కోసం కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 9న రాష్ట్ర ప్రభుత్వాలకు పంపించిన విద్యుత్ సంస్కరణల సర్కులర్ ఉచిత విద్యుత్ కు మంగళం పాడే విధంగా ఉందని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చపిలుపు మేరకు జిల్లా,డివిజన్ కేంద్రాల్లో రైతు ప్రదర్శనలు జయప్రదం చేయాలని కోరారు.రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ మాట్లాడుతూ. పత్తి,ధాన్యం కొనుగోల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించడానికి దృష్టి సారించాలిని డిమాండ్ చేశారు ఖమ్మం జిల్లాలో రబీ సీజన్ సన్న ధాన్యం బోనస్ రూ.63 కోట్లు విడుదల చేయాలని రుణమాఫీ సక్రమంగా చేయకపోవడంతో రైతులు నిరాశతో ఉన్నారని సంపూర్ణ రుణమాఫీ చేయాలని కోరారు. మహాసభ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జెండా సీనియర్ నాయకులు ధానియకుల నాగేశ్వరరావు ఎగురవేశారు. మహాసభలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాతా భాస్కర్ రావు,కుసుపూడి మధు,ప్రతాపనేని వెంకటేశ్వరరావు,నాగళ్ళ శ్రీధర్, బోడేపూడి వీరభద్రం,వంకాయలపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించి న నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన డివిజన్ అధ్యక్ష కార్యదలుగా చిలకల వెంకటేశ్వర్లు,ఎస్ కె.మీరా సాహెబ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# చదువుల పండుగ,కలలు కనేద్దాం,నేర్చుకుందాం.. సాధిద్దాం!



**నారాయణపేట జిలా ్లప్రతినిధి, నవంబర్11 (సూర్యరేఖ)** జిల్లా కలెక్టర్ పాఠశాల విద్యాశాఖ - సమగ్రశిక్ష నారాయణపేట జిల్లా వారి ఆదేశానుసారం మంగళవారం మరికల్ మండలంలో చదువులపండుగ,కలలు కనేద్దాం.. నేర్చుకుందాం..సాధిద్దాం కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా బ్రాండింగ్ చేస్తూ, కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో క్విజ్,స్పెల్ బిరీడింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ పోటీలలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల నుంచి మూడవతరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకువిద్యార్థులను భాగస్వాములను చేస్తూ,ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ,స్థానంలో గెలుపొందిన విద్యార్థులకు అభినందన ప్రశంస పత్రాలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఈకార్యక్రమంలో పాల్గొన్న ప్రతి పాఠశాలలకు భాగస్వామ్య ప్రశంసా పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మండల విద్యాధికారి మిర్జా కలీముల్లా మాట్లాడుతూ...చదువుల పండుగ అనే 100 రోజుల పఠనోత్సవం కార్యక్రమాన్ని అన్ని పాఠశాలలలో విజయ వంతం చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మీర్జా కలీముల్లా,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నాగరత్నమ్మ,గోవర్ధన్ గౌడ్,విజయకృష్ణ,శివకుమార్ సిఆర్పి రిసోర్స్ పర్సన్లు సురేష్,వేముల సుధీర్, వినోద్ జ్ఞానేశ్వర్ నటరాజ్,రవీందర్ రెడ్డీ,కిషోర్, సంతోష్,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మండల వనరుల కేంద్ర సిబ్బంది, తదితరులు పాల్గొనడం జరిగింది.

## బెల్లంపల్లి,లో వాహనాల తనిఖీలు..

ప్రజల భద్రతకే ప్రాధాన్య
వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు



**బెల్లంపల్లి,నవంబర్11 (సూర్యరేఖ)**బెల్లంపల్లి 1టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కంట ఏరియా,న్యూబస్టాండ్,హనుమాన్ విగ్రహం ప్రాంతాల్లో సాయంత్రం 6గంటల నుండి రాత్రి9 గంటల వరకు వాహన తనిఖీలు నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వన్ టౌన్ సీఐ శ్రీనివాస రావు పర్యవేక్షణలో పోలీసులు వాహన పత్రాలు లైసెన్స్‌లు హెల్మెట్ వినియోగం వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ప్రజల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా ఈతనిఖీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.వాహనదారులు నిబంధనలు పాటించాలని,భద్రత కోసం అందరూ సహకరించాలని సీఐ శ్రీనివాసరావు సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## తాండూర్ ఐబి వద్ద విస్తృతంగా వాహనాల తనిఖీలు..



**బెల్లంపల్లి,నవంబర్11 (సూర్యరేఖ)** రామగుండం పోలీస్ కమిషనర్ అంబార్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు మంచిర్యాల డీసీపీ భాస్కర్ మార్గదర్శకత్వంలో బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ పర్యవేక్షణలో తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవయ్య నేతృత్వంలో మంగళవారం రాత్రి తాండూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కిరణ్ కుమార్,సిబ్బందితో కలిసి ఐబి అండర్ బ్రిడ్జ్ సమీపంలో వాహనాల తనిఖీ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సీఐ దేవయ్య మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.మద్యం సేవించి వాహనం నడపవద్దని,రాంగ్ రూట్‌లో ప్రయాణించవద్దని,త్రిబుల్ రైడింగ్ చేయరాదని, మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని తెలిపారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని,నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ వేసుకోవాలని,ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని భారీ వాహనాలు నడిపేవారు వేగాన్ని నియంత్రించాలని సూచించారు.తనిఖీల సమయంలో వాహన పత్రాలు తమ వద్ద ఉంచుకోవాలని,లేని పక్షంలో జరిమానాలు విధించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు,హెడ్ కానిస్టేబుళ్లు,కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## ప్రమాద బాధిత కుటుంబానికి భీమా చెక్కు అందజేత..

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల,నవంబర్11(సూర్యరేఖ)** ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ద్వారా ప్రమాద భీమా పథకంలో ప్రీమియం చెల్లించిన లబ్ధిదారుడి కుటుంబానికి రూ.10 లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి,పోస్టల్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ శ్రీనివాస్,లతో కలిసి ప్రమాద బాధిత కుటుంబానికి చెక్ అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ఖాతాదారుడు అందె విజయ్ ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ లో 520 రూపాయలు ప్రమాద బీమా పాలసీ తీసుకున్నారని ఇటీవల హైదరాబాద్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారని తెలిపారు.తపాలా కార్యాలయం,టాటా గ్రూప్ ఆక్సిడెంటల్ గార్డ్ క్లెయిమ్ సెటిల్ కాగా బాధిత కుటుంబానికి ప్రమాద భీమా చెక్కు అందజేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలో ఈ పథకంలో 20 వేల మంది పాలసీ తీసుకున్నారని,ప్రజలు పోస్టల్ లో ప్రమాద భీమా,పిఎంజెజెబివై,సుకన్య ఇతర కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ పోస్ట్ మాస్టర్ పివి ఎస్ఎన్ కుమారి,ఐటిఐ ప్రిన్సిపాల్ వై.రమేష్.పోస్టల్ మేనేజర్ సాగర్,సిబ్బంది పాల్గొన్నారు.,

## జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ వైపే..

షబ్బీర్ అలీ

**కామారెడ్డి,నవంబర్11(సూర్యరేఖ)** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఎగ్జిట్ పోల్స్ పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆయన అన్నారు

# వృక్షాలను కాపాడితే.. అవి భవిష్యత్తుకు రక్షణగా మారతాయి





**సదా సేవ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు సంగి సంతోష్**

**మందమర్రి,నవంబర్11(సూర్యరేఖ)**వృక్షాలను నేడు కాపాడితే,అవి మన ఆరోగ్యం, భవిష్యత్తుకు రక్షణగా మారతాయని సదా సేవా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సంగి సంతోష్ కోరారు. సదా సేవ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన వృక్షో రక్షిత రక్షితః కార్యక్రమంలో భాగంగా 55వ రోజు మంగళవారం విజయక్రాంతి పాత్రికేయుడు విజయ్ మొక్కలను నాటారు.ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు సంతోష్ మాట్లాడుతూ... ప్రకృతిని పచ్చగా ఆహ్లాదకర, ఆరోగ్యకర వాతావరణంగా మార్చేశక్తి ఒక వృక్షాలకే ఉందనడంలో ఏం మాత్రం అతిశయోక్తి లేదని అన్నారు.పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా సంస్థ ఆధ్వర్యంలో నిర్విరామంగా మొక్కలు నాటే కార్యక్రమం యజ్ఞంగా చేపట్టడం జరిగిందన్నారు. మొక్కలు నాటి సంరక్షించడం ద్వారా పర్యావరణం కలుషితం కాకుండా ఉంటుందని,స్వచ్ఛమైన గాలి మొక్కలతోనే సాధ్యమవుతుందన్నారు. మొక్కలతోనే మానవాళి మనుగడ ఆధారపడి ఉంటుందని,ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించడం ద్వారా పర్యావరణం కాలుష్యం బారిన పడకుండా ఉండటమే కాకుండా వర్షాలు సమృద్ధిగా కురిసి భూగర్భ జలమట్టం పెంపొందుతుందని అంతే కాకుండా పంటలు సాగు పెరుగుతుందన్నారు. పశుపక్ష్యాదులకు అవసరమైన ప్రాణ వాయువును అందిస్తూ త్యాగానికి మరో పేరుగా చెట్లు అలరారుతున్నాయని అన్నారు.వీటన్నింటినీ దృష్టి లో పెట్టుకొని ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని సంరక్షించాలని తద్వారా జీవసంపత్తిని పరిరక్షిస్తాయని కోరారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఎండి సలామొద్దీన్ లు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు చేయాలి..

**జిల్లా కలెక్టర్**

**కామారెడ్డి,నవంబర్11(సూర్యరేఖ)** తాడ్వాయి మండలంలోని మక్కా కొనుగోలు కేంద్రం,కృష్ణాజీవాడి గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ మంగళవారం సందర్శించి,కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్శనలో కలెక్టర్ మక్క పంటసాగు చేసిన రైతుతో ముఖాముఖీగా మాట్లాడి పంటల ఉత్పత్తి, ధరలు,ఆదాయ పరిస్థితులను తెలుసుకున్నారు. మక్క పంట వల్ల ఎంత లాభం వస్తుంది,పంటను కోతకు సిద్ధం చేయడానికి ఎంత కాలం పడుతుంది,వరి పంటతో పోలిస్తే మక్క పంట ద్వారా రైతులకు ఎంత అదనపు ఆదాయం వస్తుంది వంటి అంశాలపై చర్చించారు.రైతు మాట్లాడుతూ...తమ అనుభవాలను,మార్కెట్ ధరలపై తమ అభిప్రాయాలను కలెక్టర్ తో పంచుకున్నారు. ప్రతీ సారి మక్క పంట సాగు చేయడం వలన వరి కంటే ఎక్కువ లాభం పొందుతున్నానని,క్రాఫ్ తొందరగా అవుతుందని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని వివరించారు.ఈ సందర్శనలో రైతు తన కొడుకుతో కలిసి కొనుగోలు కేంద్రం వద్ద కనిపించగా, కలెక్టర్ ఆ బాలుడిని పాఠశాలకు ఎందుకు వెళ్ళలేదని ఆరా తీశారు.ఈ సందర్భంగా కలెక్టర్ తల్లిదండ్రులకు సూచిస్తూ,"పిల్లలను ప్రతిరోజూ పాఠశాలకు పంపడం ప్రతి తల్లిదండ్రుల బాధ్యత,పిల్లల భవిష్యత్తు కోసం విద్య చాలా ముఖ్యం చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి,"అని తెలిపారు. కలెక్టర్ రైతుల సూచనలు సేకరించి,పంటల కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, సమయపాలనతో కొనసాగాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రం వద్ద మాయిచ్చర్ ఎలా చెక్ చేస్తున్నారని అధికారులను



అడిగి తెలుసుకొని మిషన్ ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలనీ అన్నారు.హమాలీల కొరత ఏమైన ఉందా,గన్ని సంచులు సరిపడా ఉన్నాయని,ప్రతీ కేంద్రంలో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.లోకల్ యాప్ లో ఎంట్రీలు చేయాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. పంచాయితి సెక్రటరి, ఎంపిడిఓ,తదితర సిబ్బంది అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు కొనుగోలుపై పర్యవేక్షణ జరపాలని తెలిపారు.వానాకాలం 2025 సంవత్సరానికి గాను మొక్కజొన్న ను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయుటకు జిల్లాలో 18 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని,జిల్లాలో ప్రస్తుతం 13 కేంద్రాల్లో కొనుగోలు ప్రారంభించి ఇప్పటివరకు 2149.5 క్వింటాల్లాను రైతుల నుండి కొనుగోలు చేయడం జరిగిందని,రైతులు తమ పంటను నాణ్యత ప్రమాణాలు,తేమ శాతం 14 లోపు ఉండేటట్లు కొనుగోలు కేంద్రాలకు తెచ్చి కనీస మద్దతు ధర రూ.2400 పొందాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ విక్టర్, డిప్యూటి ట్రైనీ కలెక్టర్ రవితేజ,సివిల్ సప్లై అధికారి వెంకటేశ్వర్లు, శ్రీకాంత్,రామ్మోహన్,తహసిల్దార్ శ్వేత, ఎంపిడిఓ, పంచాయితి సెక్రటరి, ఎంపిఓ, తదితరులు ఉన్నారు.

# వరి కొను గోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్





**నారాయణపేట జిల్లాప్రతినిధి, నవంబర్11 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా,మక్తల్ నియోజకవర్గంలోని మాగనూర్ మండలం అడివి సత్యారం గ్రామ పంచాయతీలో గల వరి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు.కేంద్రానికి ఇప్పటి వరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం విక్రయానికి వచ్చిందని అడిగి తెలుసుకున్నారు.సన్నరకం బియ్యం సెంటర్ లో గన్ని బ్యాగులు ఎన్ని ఉన్నాయని కలెక్టర్ ప్రశ్నించగా 15 వేలబ్యాగ్స్ అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు కలెక్టర్ కు తెలిపారు.అనంతరం కలెక్టర్ మాగనూరు మండలం అమ్మపల్లి, వడ్వాట్, గుడే బల్లూరు అడి విసత్యారం పంచాయతీ పరిధి లోని పీఏసీఎస్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఈ వారం, రోజుల్లో హార్వెస్టింగ్ ఎంత ఉంటుందని అడిగి తెలుసుకున్నారు.ఎన్ని బస్తాలు ఉన్నాయని అడగగా వారానికి 5000 బ్యాగ్ ల బ్యాగులు వస్తాయని, ఒక లారీలో 800ల బస్తాలు వస్తాయని అక్కడి సిబ్బంది తెలిపారు.రెండేసి కేంద్రాలు ఉన్న చోట కూలీలను పురమాయించాలని ఆమె సూచించారు. గుడేబల్లూరు కేంద్రం నుంచి ఇప్పటి వరకు1776 ధాన్యం బస్తాలను మిల్లులకు తరలించడం జరిగిందని సిబ్బంది చెప్పారు.అన్ని కేంద్రాలలో తప్పని సరిగా వివరాలను ట్యాబ్ లలో నమోదు చేయాలని,కొనుగోళ్లకు సంబంధించిన అన్ని వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. ముఖ్యంగాకేంద్రాలలో రైతులకు ఇబ్బంది కలగ కుండా చూడాలన్నారు.ప్రతి అధికారిస్థానికంగా ఉండాలన్నారు.సన్నరకం బియ్యం బస్తాలపై ఎస్ అని రాయాలన్నారు.అలాగే సంచులలో ధ్యానం నింపిన తరవాత ఎర్ర దారంతో సంచులను కుట్టించాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో మాగానూరు తహసిల్దార్ ఎంపీడీఓ సంబంధిత ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ గెలవడం ఖాయం..

**మాజీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొహీనుద్దీన్**



**కొల్చారం,నవంబర్11(సూర్యరేఖ)** జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలవడం ఖాయమని మాజీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొయినుద్దీన్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మంగళవారం "సూర్యరేఖ" తో మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు నవీన్ యాదవ్ కు పట్టం కట్టడం ఖాయమని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పథకాలను చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గ చూపుతున్నారని ఆయన తెలిపారు.మంగళవారం జరిగిన ఉపఎన్నికల సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని మొహీనుద్దీన్ ధీమా వ్యక్తం చేశారు.

## ఘనంగా భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ కే.రాజకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు..



**దామరగిద్ద,నవంబర్11(సూర్యరేఖ)** భీష్మరాజ్ పాండేషన్ చైర్మెన్ డాక్టర్ కే.రాజకుమార్ రెడ్డికి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీదుర్గా జీవిత చరిత్రను రాసిన యువ కవయిత్రి షేక్ నేహ్మా..



**విజయవాడ,నవంబర్11(సూర్యరేఖ)** దుర్గాదేవి జీవిత చరిత్రను రాసిన షేక్ నేహ్మా జాతి,మత సమగ్రతకు నిదర్శనమని రమ్య,త్రిపుర,తేజశ్రీ,లు అన్నారుఈ మేరకు వారు మాట్లాడుతూ..దసరా ఉత్సవాలు 2025లో భాగంగా శ్రీదుర్గాదేవి జీవిత చరిత్ర అనే పుస్తకాన్ని చింతలపాడు గ్రామానికి చెందిన యువ కవయిత్రి షేక్ నేహ్మా రచించి అందరి దృష్టిని ఆకర్షించింది.షేక్ నాగుల్ మీరా కుమార్తె నేహ్మా గ్రామంలోనే ప్రాథమిక విద్యను అభ్యసించి,ప్రభుత్వ పాఠశాలలో సెకండరీ విద్యను పూర్తిచేసిందని అన్నారు.అనంతరం నందిగామలో డిగ్రీ పూర్తిచేసి,ప్రస్తుతం నాగార్జున యూనివర్సిటీలో ఎంఎస్సీ డేటా సైన్స్‌లో మాస్టర్స్ చదువుతోందని వివరించారు.చిన్న వయసులోనే రచనా వ్యాసంగంపై ఆసక్తి పెంచుకున్న నేహ్మా,వ్యాసాలు,కవితలు రాయడాన్ని అలవాటుగా మార్చుకుని అనేక అవార్డులు,ప్రశంసలు అందుకుందన్నారు.ముస్లింగా పుట్టినా జాతి,మత సమగ్రతకు నిదర్శనంగా నిలిచిన నేహ్మా,దుర్గాదేవి జీవిత చరిత్రపై పుస్తకం రచించడం గ్రామ ప్రజల ప్రశంసలకు పాత్రమైందన్నారు.ఆమె సాహిత్య ప్రస్థానం మరింత ఎత్తులకు చేరుకోవాలని,నేహ్మా తన రచనలతో సమాజానికి స్ఫూర్తి కావాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు వివరించారు.

## బాలుడు అదృశ్యం..



**దామరగిద్ద,నవంబర్11 (సూర్యరేఖ)** బాలుడు అదృశ్యమైన సంఘటన దామరగిద్ద పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దామరగిద్దకు చెందిన వెంకటప్ప, లక్ష్మీల కుమారుడు బద్రినాథ్ 8వ తరగతి చదువుతున్నాడు. కాగా ఈ నెల10వ తేదీన సాయంత్రం బయటకు వెల్లిన బద్రినాథ్ ఇంటింటికి తిరిగి రాలేదు.దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు బంధువులు,స్నేహితుల ఇళ్లల్లో వాకబు చేశారు.అయినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకుకేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.బాలుడి గురించి ఎవరికైనా తెలిస్తే ఫోన్ నెంబర్లు 7842402690, 9703349633 లలో తెలియజేయాలన్నారు.

# విద్యార్థులకు నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనాన్ని అందించాలి





విద్యార్థులతో కలిసి భోజనం చేసిన పేట కలెక్టర్

**నారాయణపేటజిల్లా ప్రతినిధి,నవంబర్11 (సూర్యరేఖ)** విద్యార్థులకు నాణ్యతతో కూడిన రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సూచించారు. మంగళ వారం ఆమె మక్తల్ పట్టణంలోని మహాత్మాజ్యోతిబాపూలె పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.అదే సమయంలో పాఠశాలలో నిర్వహిస్తున్న మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ జయంతి(జాతీయ విద్యా దినోత్సవం)వేడుకల్లో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగాపలువురు విద్యార్థులు అజాద్ జయంతి గురించి ప్రసంగం ఇచ్చారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ...పదవ తరగతి సిలబస్ ఇప్పటివరకు ఎంతవరకు పూర్తి అయిందని విద్యార్థులను ద్వారా తెలుసుకున్నారు. ఏసబ్జెక్ట్ చదవడానికి కష్టం అవుతుందని ప్రశ్నించారు.గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మెరుగైన ఫలితాలు సాధిస్తామని విద్యార్థులు తెలపగా అందులో 20మంది విద్యార్థులు 550పై మార్కులకు పైగా సాధిస్తామన్నారు.తర్వాత భోజన సదుపాయలపై కలెక్టర్ ఆరా తీశారు.రోజూ ఉదయం ఎన్ని గంటలకు లేస్తారని,లేచాక ఏమి చేస్తారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఫ్యూచర్ ప్లానింగ్ గురించి ఒక్కొక్కరిని అడిగారు. ఏమేమి ఆటలు ఆడతారని ప్రశ్నించారు.స్లిప్ టెస్టులు పెడుతున్నారా? లేదా?నాన్ వెజ్ తింటున్నారా లేదా అని,మెస్ కమిటీ ఉందా ? ఆకమిటీ సభ్యులు ముందుగా భోజనం రుచిచూస్తున్నారా అని విద్యార్థులతో ఆరా తీశారు. వసతి గృహంలో ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు వండినమధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.మధ్యాహ్న భోజన నాణ్యత,రుచిని తెలుసుకునేందుకు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో మక్తల్ తహసిల్దార్ సతీష్ కుమార్ ఎంపీడీవో రెవెన్యూఅధికారులు వసతి గృహ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువ లేనివి





నేషనల్ ఎడ్యుకేషన్ డే..

**నారాయణపేటజిల్లా ప్రతినిధి, నవంబర్11 (సూర్యరేఖ)** స్వాతంత్ర్య సమరయోధుడిగా,కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవలు ఎప్పటికీ మరువ లేనివని జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు.మంగళవారం భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించుకుంటున్న నేపథ్యంలో జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఇతర అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి,"నేషినల్ ఎడ్యు కేషన్ డే","మైనారిటీ వెల్ఫేర్ డే"11నవంబర్ ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో జయంతి ఉత్సవ సంబరాలను నిర్వహిస్తుందని తెలిపారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ అరబిక్ ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ,పర్షియన్,బెంగాలీ తదితర అనేక భాషల్లో ప్రావీణ్యత పొందారన్నారు. ఉప్పు సత్యాగ్రహం క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొన్నారని ఆజాద్ ఖిలాఫత్ ఉద్యమం ద్వారా ముస్లిం కమ్యూనిటీలో బ్రిటిష్ వ్యతిరేక భావాలు పెంచి అన్ని వర్గాల ప్రజలు స్వాతంత్రోద్యమంలో పాల్గొనేలా కీలకపాత్ర పోషించారన్నారు.దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా11ఏళ్ల పాటు పని చేసిన మౌలానాకు మరణాంతరం1992లో భారతరత్న పురస్కారం లభించిందన్నారు.విద్య లేకుండ దేశం అభివృద్ధి చెందదని,విద్య స్వాతంత్రానికి రెండో రూపముగా పేర్కొన్న మౌలానా భారత విద్యా వ్యవస్థకు బలమైన పునాదివేసిన మహానుభావుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి ఎంఎ రషీద్,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్ సిబ్బంది,మైనార్టీ కళాశాల విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో అవినీతి వ్యతిరేక భావజాలాన్ని పెంపొందిస్తాం

అవినీతిని నిర్మూలించడం కోసం ప్రతి పౌరుడి బాధ్యత..
ధైర్యం,సొంత నిబద్ధతతోనే అవినీతి నిర్మూళన..
సూరారం లూయిస్ బ్రెల్ భవన్‌లో యాంటీ కరప్షన్
నూతన కమిటీ ప్రమాణ స్వీకారం..





**హైదరాబాద్,నవంబర్11(సూర్యరేఖ)** అవినీతి దేశ అభివృద్ధికి అతిపెద్ద అడ్డంకి అని,ప్రజాస్వామ్య బలహీనతకు కారణమయ్యే ఈ అవినీతిని నిర్మూలించడం కోసం ప్రతి పౌరుడు ముందుకు రావాలని నేషనల్ డైరెక్టర్ ఉప్పు సంజీవరావు అన్నారు.సూరారం లూయిస్ బ్రెల్ భవన్‌లో యాంటీ కరప్షన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాష్ట్ర కొత్త కమిటీ ఏర్పాటుతో పాటు ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నేషనల్ డైరెక్టర్ ఉప్పు సంజీవరావు,నేషనల్ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి,తెలంగాణ చైర్మన్ ఇన్నా రెడ్డి,వైస్ చైర్మన్,స్టేట్ సెక్రటరీ,స్టేట్ కోఆర్డినేటర్స్,స్టేట్ ఇంచార్జ్‌లు,జిల్లా ప్రెసిడెంట్లు,జిల్లా కోఆర్డినేటర్లు సంస్థకు చెందిన పలువురు నేతలు పాల్గొన్నారు. నూతన కమిటీ సభ్యులకు అధికారికంగా నియామకపత్రాలు అందజేశారు. అనంతరం వారు తమ బాధ్యతలను స్వీకరించి ప్రమాణ స్వీకారం చేశారు.ప్రజల్లో అవినీతి వ్యతిరేక భావజాలాన్ని పెంచి,పారదర్శక పాలన కోసం పనిచేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వక్తలు ప్రస్తావించారు.ఈ సందర్భంగా నేషనల్ డైరెక్టర్ ఉప్పు సంజీవరావు మాట్లాడుతూ... యువతలో నైతిక విలువలను పెంచి,అవినీతి రహిత తెలంగాణ నిర్మాణం తమ ప్రధాన లక్ష్యమన్నారు.ప్రతి మండలం,జిల్లా స్థాయిలో యాంటి కరప్షన్ కార్యకర్తలను ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.అనంతరం రాష్ట్ర చైర్మన్ మాట్లాడుతూ.. సమాజంలో అవినీతి ఎదిరించేందుకు సొంత ధైర్యం,సొంత నిబద్ధత అవసరమన్నారు.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం తమ కర్తవ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ సెక్రటరీ మాట్లాడుతూ...అవినీతి నిరోధక చట్టాలపై అవగాహన పెంచడం,ప్రభుత్వ సేవలలో పారదర్శకతను సాధించడం,ప్రజా సమస్యలను న్యాయబద్ధంగా పరిష్కరించడం వంటి అంశాలపై దృష్టి పెట్టనున్నట్లు వెల్లడించారు.నూతన కమిటీ సభ్యులు సంస్థ లక్ష్యాలను పాటిస్తూ బాధ్యతగా పనిచేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సభ్యులు,నాయకులు తదితరులు తెలిపారు.

## నిజాంపేట్ గ్రామంలో టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి..

నలుగురు జూదగాళ్లు అరెస్ట్..



**మెదక్,నవంబర్11(సూర్యరేఖ)** మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, మెదక్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిజాంపేట్ గ్రామ పరిధిలోని థలపల్లి కిషోర్ గౌడ్ ఇంటిపై అక్రమ జూద కార్యకలాపాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు దాడి నిర్వహించారు.ఈ దాడిలో నలుగురు వ్యక్తులు జూదం ఆడుతున్నట్లు గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుండి రూ.6,451నగదు,4 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.అనంతరం స్వాధీనం చేసిన వస్తువులను తదుపరి చట్టపరమైన చర్యల కోసం నిజాంపేట్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, మాట్లాడుతూ...జూదం వంటి అక్రమ కార్యకలాపాలు సమాజానికి హానికరమైనవి.ఇలాంటి చట్టవ్యతిరేక చర్యల్లో పాల్గొనే వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటమని తెలిపారు.ప్రజలు ఎక్కడైనా ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కి లేదా డయల్ 100 ద్వారా సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన ఎంపీఓ



**మందమర్రి,నవంబర్11(సూర్యరేఖ)** మండలంలోని అందుగులపేట గ్రామపంచాయతిని మండల పంచాయతీ అధికారి ఎం.సత్యనారాయణ మంగళవారం సందర్శించి గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను సమీక్షించారు.యాప్ ఇన్స్పెక్షన్ లో భాగంగా గ్రామాన్ని సందర్శించిన ఆయన గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను, వాటర్ అండ్ శానిటేషన్కు సంబంధించిన 7 రిజిస్టర్స్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామంలో తడి,పొడి చెత్త వేరు వేరుగా సేకరించాలని,గ్రామంలో ప్లాస్టిక్ కవర్లు లేకుండా చూసుకోవాలని,మురికి కాలువలు పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు.అలాగే గ్రామపంచాయతీ రికార్డులు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## హైదరాబాద్ లో భారీ కుట్ర..

హైదరాబాద్ లో మంచినీళ్లు,ప్రసాదాల్లో విషం.. బయటపడ్డ భయంకర ఉగ్రకుట్ర.!



**రాజేంద్రనగర్,నవంబర్11 (సూర్యరేఖ)** దేశంలో మళ్ళీ అల్ల కల్లోలం సృష్టించేందుకు ఉగ్రవాదులు భారీ ప్లాన్ వేశారు.దీని కోసం పెద్ద నగరాలనే టార్గెట్ చేసినట్లు తెలుస్తోంది.తాజాగా ఢిల్లీలో పేలిన కారు బాంబే ఇందుకు నిదర్శనం.దీని తరువాత ఫరీదాబాద్‌లో భారీ ఎత్తున పేలుడు పదార్థాలు బయటపడడం ద్వారా మరిన్ని ఉగ్ర దాడులకు ప్లాన్ చేశారని తెలుస్తోంది.దాంతో హైదరాబాద్ లో కూడా ఇలాంటి ప్లానే బయటపడింది.

**-నీళ్ళు,ప్రసాదాల్లో విషం..**

తాజాగా గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ పోలీసులు నగర శివారు రాజేంద్రనగర్ లో డాక్టర్ సయ్యద్ అహ్మద్ మోహియుద్దీన్ ను అరెస్ట్ చేశారు.ఇతను హైదరాబాద్ లో పెద్ద ఎత్తున సామూహిక విష ప్రయోగానికి ప్రణాళిక రచించాడని పోలీసు విచారణలో తేలింది. రాజేంద్రనగర్ సర్కిల్ ఫోర్ట్ వ్యకాలనీలో నివాసం ఉంటున్న సయ్యద్. చైనాలో ఎంబీబీఎస్ చదివాడు.ఆ తరువాత ఆన్ లైన్ కన్సల్టెంట్ డాక్టర్ గా పని చేస్తూ ఉగ్రవాదులతో పరిచయం పెంచుకున్నాడు.ఆ క్రమంలో పాకిస్తానీహ్యాండ్లర్ల నుంచి అందిన ఆదేశాల మేరకు దేశంలో ప్రాణాంతకమైన రిసిన్ కెమికల్ తో దాడులు చేసేందుకు ప్లాన్ చేశాడు. ప్రపంచంలోనే అత్యంత ప్రాణాంతకమైన జీవ విషాల్లో రిసిన్ ఒకటి. రుచి,వాసన లేకపోవడం దీని ప్రత్యేకత.దీనిని ఎందులో కలిపినా ఎవరూ గుర్తుపట్టలేరు.చివరకు నీళ్ళల్లో కలిపినా కూడా తెలియదు.అందుకే ప్రజలను చంపేందుకు దీనిని ఎంచుకున్నారని పోలీసులు చెబుతున్నారు. అందరికీ సులభంగా దొరికే ఆముదం గింజల నుంచి రిసిన్ ను తయారు చేస్తున్నారు.దీనిని దేశంలోని ప్రధాన నగరాల్లో మంచి నీళ్ళు,గుడి ప్రసాదాల్లో కలిపి ఇచ్చేందుకు డాక్టర్ సయ్యద్ మొహయుద్దీన్ ప్లాన్ చేశాడు.విషాన్ని ఇవ్వడం ద్వారా దేశంలో వేలాది మంది మరణించేలా ప్రణాళికలు తయారు చేసుకున్నట్లు పోలీసులు చెబుతున్నారు.



# మెగాస్టార్ చిరంజీవి - బాబీ కొల్లి కాంబోలో 'మెగా 158' సెన్సేషన్ ఆయన చేరికతో హైప్ డబుల్!

మెగాస్టార్ చిరంజీవి వరుస ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నారు. ఇప్పటికే 'విశ్వంభర' షూటింగ్ దాదాపు పూర్తిచేసిన ఆయన, ప్రస్తుతం 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రానికి ఫైనల్ టచ్ ఇస్తున్నారు. ఈ సినిమా పూర్తైన వెంటనే మరో భారీ ప్రాజెక్ట్‌కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ఈ చిత్రం దర్శకుడు బాబీ కొల్లి డైరెక్షన్‌లో తెరకెక్కనుంది. ప్రస్తుతం 'మెగా 158' ప్రచారం జరుపుకుంటున్న ఈ చిత్రం పాన్ ఇండియా సినిమాగా రూపొందనుంది. ఈ సినిమా కాస్టింగ్, టెక్నీషియన్ల ఎంపికలపై గత కొద్ది రోజులుగా ఫిలింసర్కిల్స్‌లో జోరుగా చర్చ నడుస్తోంది. తాజాగా ఈ మూవీకి సంబంధించిన కీలక అప్‌డేట్ బయటకు వచ్చింది. 'మెగా 158' సినిమాకి మాలీవుడ్ టాప్ డీఓపీ నిమిష్ రవి సినిమాటోగ్రఫీ నిర్వహించనున్నారని సమాచారం. 'లుకా', 'రోర్‌షాక్', 'కురుప్', 'కింగ్ ఆఫ్ కొట్టా' వంటి మలయాళ చిత్రాలతో అద్భుతమైన విజువల్స్ అందించిన నిమిష్, టాలీవుడ్‌లో 'లక్కీ భాస్కర్' ద్వారా ఎంట్రీ ఇచ్చారు. ఇటీవల భారీ విజయం సాధించిన 'లోకా చాప్టర్ 1' చిత్రానికి కూడా ఆయనే సినిమాటోగ్రాఫర్. ఇప్పుడు ఈ ప్రతిభావంతుడైన టెక్నీషియన్ చిరంజీవి - బాబీ ప్రాజెక్ట్‌తో జాయిన్ అవుతుండటంతో సినిమా హైప్ మరింత పెరిగింది. 'మెగా 158'లో ఇద్దరు హీరోలు కనిపించనున్నారని, అందులో ఒకరుగా తమిళ హీరో కార్తీ ఉండబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. అలాగే బాలీవుడ్ దర్శకుడు-నటుడు అనురాగ్ కశ్యప్ విలన్‌గా నటించే అవకాశం ఉందని టాక్. హీరోయిన్‌గా మాళవిక మోహనన్ పేరు వినిపించినా, ఆమె దీనిని ఖండించింది. సంగీత దర్శకుడిగా మొదట ఎస్. థమన్ పేరు వచ్చినా, తరువాత దేవిశ్రీ ప్రసాద్ కూడా రేసులో ఉన్నారని ప్రచారం. వీరిలో ఎవరు ఫైనల్ అవుతారో త్వరలో తెలుస్తుంది. చిరంజీవి %-% బాబీ కాంబోలో వచ్చిన 'వాల్తేరు వీరయ్య' 2023 సంక్రాంతికి భారీ హిట్‌గా నిలిచింది. రూ.230 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసిన ఆ సినిమా తర్వాత, వీరిద్దరి కాంబోపై అభిమానుల్లో అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. ఈ చిత్రాన్ని ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె నారాయణ, లోహిత్ భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు.

# అల్లరి నరేశ్ క్రైమ్ థ్రిల్లర్.. ట్రైలర్ వచ్చేసింది



కామెడీ సినిమాలతో అభిమానులను అలరించిన హీరో అల్లరి నరేశ్. అయితే గత కొంతకాలంగా తన ట్రెండ్‌కు భిన్నంగా మాస్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. ఉగ్రం, బచ్చలమల్లి చిత్రాలతో తన ట్రాక్ మార్చాడు. అయితే ఈ చిత్రాలేవీ ఆయనకు పెద్దగా కలిసి రాలేదు. అయినా మళ్లీ అదే ట్రాక్‌లో వెళ్తున్నారు. ఈ సారి మాస్‌కు భిన్నంగా క్రైమ్ థ్రిల్లర్ మూవీతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు. తాజాగా అల్లరి నరేశ్ నటించిన క్రైమ్ అండ్ హారర్ థ్రిల్లర 12ఏ రైల్వే కాలనీ ఈ చిత్రాన్ని నాని కాసరగడ్డ దర్శకత్వంలో తెరకెక్కించారు. పొలిమేర చిత్రాల డైరెక్టర్ అనిల్ విశ్వనాథ్ ఈ సినిమాకు కథ అందించారు. ఈ చిత్రంలో పొలిమేర ఫేమ్ కామాక్షి భాస్కర్ల హీరోయిన్‌గా నటించింది. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ చిత్రం నవంబర్ 21న థియేటర్లలో విడుదల కానుంది. తాజాగా విడుదలైన ట్రైలర్ చూస్తే కథ మొత్తం మర్డర్ కేసు చుట్టే తిరగనున్నట్లు తెలుస్తోంది. ఓ హత్య కేసు ఆధారంగా ఈ సినిమాను రూపొందించినట్లు అర్థమవుతోంది. ఈ మూవీలో సాయి కుమార్, వైవా హర్ష, గెటప్ శ్రీను, సద్దాం, జీవన్ కుమార్, గగన్ విహారి, అనీష్ కురువిల్లా, మధుమణి కీలక పాత్రలు పోషించారు.

# 3,800 హార్ట్ సర్జరీలకు ఆర్థిక సాయం.. గిన్నిస్ బుక్‌లో బాలీవుడ్ సింగర్



బాలీవుడ్ ప్రముఖ గాయని పలక్ ముచ్చల్ తన మంచి మనసుతో గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించుకుంది. ఆర్థిక సాయం అందక గుండె సమస్యలతో బాధపడుతున్న దాదాపు 3,800 మందికి పైగా పేద పిల్లలకు గుండె శస్త్ర చికిత్సలు చేయిందేందుకు నిధులు సమకూర్చి గిన్నిస్ బుక్‌లో కెక్కింది సింగర్. పలక్ పలాష్ ఛారిటబుల్ ఫౌండేషన్ ద్వారా నిధులు సమకూర్చి నిరుపేద పిల్లలకు హార్ట్ సర్జరీలు చేయించింది ఈ సింగర్. అయితే ఈ విషయంపై ఇప్పటికే లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించుకున్న సింగర్.. తాజాగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించుకుంది. పలక్ ముచ్చల్ ఇండోర్‌లో జన్మించింది. ఒకసారి రైలు ప్రయాణంలో పేద పిల్లలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చూసి చలించిపోయిన పలక్.. నిరుపేద చిన్నారుల కోసం ఏదైనా చేయాలన్న ఉద్దేశంతో ఈ సేవా సంస్థను స్థాపించింది.



# నిశ్చితార్థం గురించి అఫీషియల్‌గా చెబుతారా?

పాన్ ఇండియా సెన్సేషన్ హీరోయిన్ రష్మిక.. గత 11 నెలల్లో ఐదు విభిన్నమైన సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. రీసెంట్‌గా అయితే 'ద గర్ల్‌ఫ్రెండ్' మూవీతో వచ్చింది. దీనికి అన్నివైపుల నుంచి ప్రశంసలు వస్తున్నాయి. ఇప్పుడు ఈ మూవీని సపోర్ట్ చేసేందుకు రష్మిక కోసం స్వయంగా విజయ్ దేవరకొండ కూడా రాబోతున్నాడు. గర్ల్‌ఫ్రెండ్' మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ సందర్భంగా మాట్లాడిన నిర్మాత అల్లు అరవింద్.. సక్సెస్ మీట్‌కు విజయ్ దేవరకొండని తీసుకొస్తానని అన్నారు. ఇప్పుడు అదే జరగబోతున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో బుధవారం సక్సెస్ ఈవెంట్ నిర్వహించబోతున్నారని టాక్. సాధారణంగా చూస్తే ఇందులో పెద్ద విషయమేం ఉండదు. కానీ గతకొన్నాళ్లుగా రిలేషన్‌లో ఉన్న వీళ్లిద్దరూ.. కొన్నాళ్ల క్రితమే రహస్యంగా నిశ్చితార్థం చేసుకున్నారు. ఈ విషయం అనధికారికంగా బయటకొచ్చినా విజయ్ గానీ రష్మిక గానీ బయటపడట్లేదు. ఎంగేజ్‌మెంట్ రూమర్స్ తర్వాత విజయ్-రష్మిక కలిసి తొలిసారి స్టేజీపై కనిపించబోతున్నారు. మరి ఇద్దరిలో ఎవరైనా ఈ విషయం గురించి మాట్లాడుతారా అనేది చూడాలి? మరోవైపు విజయ్-రష్మికల పెళ్లి గురించి కూడా అప్పుడే రూమర్స్ వచ్చేస్తున్నాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో రాజస్థాన్‌లో డెస్టినేషన్ వెడ్డింగ్ చేసుకోనున్నారని అంటున్నారు. ఇప్పుడు కనిపించబోతున్న ఈవెంట్‌లో వివాహం గురించి కూడా ఏమైనా హింట్ ఇస్తారా అనేది చూడాలి.

# నాలుగు డ్యాన్స్ స్టెప్పులు, ఏవో డైలాగ్స్ ఇకపై అలా చేయను



నేను తెలుగు తమిళంలో స్టార్ హీరోలతో నటించాను. పవన్ కల్యాణ్, అల్లు అర్జున్, నాని, నాగ చైతన్య, శివకార్తికేయన్, కార్తి, విశాల్..ఇలా హీరోలతో స్క్రీన్ షేర్ చేసుకున్నాను. అయితే నా కెరీర్ లో కొన్ని సినిమాలు చేసి ఉండకూడదు అని ఇప్పుడు రిగ్రెట్ ఫీల్ అవుతున్నా. కొన్ని కమర్షియల్ మూవీస్ లో నటించడం వల్ల నటిగా నాకు ఎలాంటి సంతృప్తి లభించదు. నాలుగు డ్యాన్స్ స్టెప్స్ వేసి, ఏవో డైలాగ్స్ చెప్పిస్తారు. ఈ రొటీన్ మూవీస్ చేసేప్పుడు నేను రియలైజ్ కాలేదు గానీ ఇకపై అలాంటి మూవీస్ చేయకూడదు అని నిర్ణయించుకున్నా' అని అన్నారు హీరోయిన్ అను ఇమ్మాన్యుయేల్. ఈ బ్యూటీ కీలకపాత్రలో, రష్మిక-దీక్షిత్ శెట్టి జంటగా నటించిన 'ది గర్ల్‌ఫ్రెండ్' మూవీ ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో దుర్గ అనే క్యారెక్టర్‌లో అను నటించింది. ఈ మూవీకి హిట్ టాక్ వచ్చిన నేపథ్యంలో తాజాగా అను మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఈ సినిమాకు సంబంధించిన అనుభవాలతో పాటు తన కెరీర్‌కు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఈ సినిమా కోసం మొదట ప్రొడ్యూసర్ ధీరజ్ నుంచి కాల్ వచ్చింది. ఆ తర్వాత రాహుల్ కలిసి స్క్రిప్ట్ చెప్పారు. స్క్రిప్ట్, నా క్యారెక్టర్ గురించి విన్న తర్వాత తప్పకుండా ఈ మూవీలో నటించాలని అనిపించింది. అమ్మాయిల గురించి ఒక మంచి విషయం చెప్పే మూవీ ఇది. ఈ చిత్రంలో నటించడం ఎంతో సంతృప్తిని ఇచ్చింది. ఇది గీతా ఆర్ట్స్ సినిమా కాబట్టి బాగా చూసుకుంటారనే నమ్మకం ఉంది. "ది గర్ల్ ఫ్రెండ్" సినిమాకు వస్తున్న రెస్పాన్స్ హ్యాపీగా ఉంది. అయితే నేను ఏ సినిమా చేసినా ఆ మూవీకి ఎలాంటి ప్రశంసలు వస్తాయని ఆశించను. ఈ చిత్రంలో దుర్గ క్యారెక్టర్ లో నటించాను. ఫస్టాఫ్ లో కొన్ని సీన్స్ చూస్తున్నప్పుడు నా క్యారెక్టర్ ను ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారో అనే భయంవేసింది. కానీ ఆ తర్వాత డైరెక్టర్ రాహుల్ నా క్యారెక్టర్ ను తీర్చిదిద్దిన విధానంతో హ్యాపీగా ఫీలయ్యా. రాహుల్ చాలా సెన్సిటివ్ డైరెక్టర్. నా క్యారెక్టర్ ఒక్కటే కాదు, అన్ని పాత్రలను చేయి పట్టి నడిపించారు. కమర్షియల్ మూవీస్ లో మాతో ఓవర్ యాక్షన్ చేయిస్తారు. ఈ చిత్రంలో నాకు అవకాశం వచ్చేసరికే రశ్మికను భూమా పాత్రకు తీసుకున్నారు. నేను భూమా పాత్రలో నటించాలని ఎప్పుడూ అనుకోలేదు. హాలీవుడ్ లో మూవీస్ చూస్తే హీరో హీరోయిన్ విలన్ ఇలా విభజన ఉండదు. ప్రతి ఒక్కరూ కథకు కాంట్రిబ్యూట్ చేసేలా క్యారెక్టర్స్ చేస్తారు. ఈ చిత్రంలో రాహుల్ అలాంటి ప్రయత్నమే చేశారు. అన్ని పాత్రలను జస్టిఫై చేసేలా మూవీ రూపొందించారు. నా కెరీర్ పరంగా అసంతృప్తిగానే ఉన్నా, అయితే నటిగా సంతృప్తి ఉంది. పెద్ద పెద్ద స్టార్స్ తో కలిసి నటించాను. అయితే నాది అవకాశాల కోసం ఆరాటపడే తత్వం కాదు. నాకు వచ్చే సినిమా తప్పకుండా దక్కుతుందని నమ్ముతా. ప్రొడ్యూసర్ ధీరజ్ తో గతంలో ఊర్వశివో రాక్షసివో సినిమా చేశాను. "ది గర్ల్ ఫ్రెండ్" లాంటి చిత్రాలు వర్కవుట్ కావాలంటే ధీరజ్ లాంటి మంచి ప్రొడ్యూసర్ ఉండాలి. మంచి టీమ్ కుదరకే గతంలో కొన్ని ఫీమేల్ సెంట్రిక్ మూవీస్ ఆదరణ పొందలేకపోయాయి. ప్రస్తుతం కొన్ని ప్రాజెక్ట్స్ డిస్కషన్స్ స్టేజ్ లో ఉన్నాయి. వాటి గురించి ఇప్పుడే ఏమీ చెప్పలేను.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,